# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 13 డిసెంబర్ 2023 | 16 పేజీలు




## రాజన్నను దర్శించుకున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.




2లో...

## భగ్గుమంటున్న నిత్యావసర వస్తువుల ధరలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నిన్న మొన్నటి వరకు టమటా, ఉల్లి ధరలతో అల్లాడిపోయిన సామాన్య ప్రజలకు ఇప్పుడు ఒక్కసారిగా బియ్యం, వెల్లుల్లి రూపంలో ఊహించనిరీతిలో ధరలు ఆకాశాన్నంటిపోవడంతో సర్వత్రా అన్ని వర్గాల ప్రజలు గగ్గోలుపెడుతున్నారు. కరీంనగర్ జిల్లాలో నలుమూలాల ఎక్కడ చూసినా పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు తినడానికి సన్నబియ్యం ధరల రేట్లు చూసి వణుకుతున్నారు.



2లో..




## సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితులపై ఆరా?

- పేరుకుపోయిన విద్యుత్ సంస్థల బకాయిలు 29వేల కోట్ల రూపాయలు
- త్వరలోనే సింగరేణి రివ్యూ మీటింగ్
- టెన్షన్‌కు గురవుతున్న అధికారులు
- వేల కోట్ల రూపాయల బకాయిలపై క్లారిటీ అడిగే అవకాశాలు
- బంగారు బాతులా వాడుకున్నది అధికారులా..? నాయకులా..?
- కార్మికవర్గంలో ఆసక్తికరమైన చర్చ



2 లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ పరిశ్రమ అయిన సింగరేణి కాలరీస్ సంస్థకు పేరుకుపోయిన విద్యుత్ సంస్థల వేలాది కోట్ల రూపాయల బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీయనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విషయం ఇప్పటికే కార్మిక వర్గంలో తెలియడంతో విద్యుత్ సంస్థల బకాయిలపై చర్చనీయాంశంగా తయారైంది.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలి

### కృత్యాధార విధానంతో తరగతి బోధన చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

2లో...



## పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో అధికారులు ఎన్నికలకు ఏర్పాట్లతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో పార్లమెంటరి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు.



2 లో..

# భగ్గుమంటున్న నిత్యావసర వస్తువుల ధరలు

మొదటి పేజీ తురువాయి..



లోయెస్ట్ బియ్యం 50 రూపాయలకు కిలో చొప్పున మార్కెట్‌లో ప్రజలకు లభిస్తున్నాయి. 5వేల రూపాయలకు క్వింటా ఇంత తక్కువ బియ్యం సన్నరకాలు ఎక్కడ లభించడంలేదు. రిటైల్ మార్కెట్‌లో అన్ని వర్గాల ప్రజలు 25కిలోలు, 50 కిలోలు, 100కిలోల బ్యాగ్ రూపంలో సాంబమషురి 5వేల రూపాయలకు క్వింటాలు, ఆర్ఎన్ఆర్ 5200 రూపాయలు, బిపిటి 6000 రూపాయలు, హెచ్ఎంటి 6200 రూపాయలు, జై శ్రీరాం ఫైన్ క్వాలిటీ బియ్యం 7500రూపాయల క్వింటాల్ ధరలు పలకడంతో బియ్యం కొనుగోలుకు జనం జంకుతున్నారు. గడిచిన 15రోజుల కాలంలో క్వింటాల్‌కు 300-800రూపాయల ధరలు పెరిగాయని మార్కెట్‌లో వ్యాపారులు చెబుతున్నారు. అక్టోబర్, నవంబర్ మాసాలలో ఆంధ్ర, ఇతర ప్రాంతాలలో కురిసిన వర్షాల వల్ల సన్నరకం వరిధాన్యం ఎక్కడ లభించకపోవడంతో వరిధాన్యానికి ఒక్కసారిగా ధరలు పెరిగాయి. కరీంనగర్ జిల్లాలో గత వారం రోజులుగా రైతులు పండించిన వరి సన్నధాన్యం జై శ్రీరాం రకానికి 3150 రూపాయలు ధర పలుకగా, ఇతర సన్న రకాల వరిధాన్యానికి 3000రూపాయలకు పైబడి ధర పలికింది. గ్రామాలలో వ్యాపారులు రైతుల నుండి సన్నరకం వరిధాన్యం నేరుగా 2900రూపాయలు, హెచ్ఎంటి వరిధాన్యం 2750 రూపాయలు, ఆర్ఎన్ఆర్ 2556 రూపాయలు, బిపిటి 2500 రూపాయలకు కొనుగోళ్లు చేస్తున్నారు. అయినప్పటికి సన్నరకం వరిధాన్యం సరిపోయేంతగా లభించకపోవడం అక్టోబర్, నవంబర్ మాసాలలో ఆంధ్ర ప్రాంతాలలో తుఫాన్ రావడంతో కర్నూల్ బిపిటి సన్నబియ్యం తెలంగాణకు రావడం నిలిచిపోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా సన్నబియ్యం లభించకపోవడంతో ఒక్కసారిగా ధరలు ఆకాశాన్నంటాయని వ్యాపారులు వాపోతున్నారు. తెలంగాణ జిల్లాలలో రాష్ట్ర ప్రభుత్వం చౌక దకాణాల ద్వారా ఇస్తున్న దొడ్డు బియ్యం 80శాతం ప్రజలు తీసుకోకుండానే రేషన్ దుకాణాలలో వేలిముద్రలు వేసి చౌకధరల దుకాణాల యజమానులకే కిలోకు 10రూపాయల నుండి 12 రూపాయలకు అక్కడే అమ్ముకుని వచ్చిన పైసలతో మరింత సొమ్ము కలుపుకుని, మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేస్తుండడంతో అందరూ వాడే బియ్యం సన్నబియ్యం కావడంతో ఒక్కసారిగా మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లలో 1001, 1010 రకాలకు చెందిన దొడ్డు వరిధాన్యాన్ని మాత్రమే ఎక్కువ శాతం పంటలు పండిస్తుండడం, ప్రభుత్వం ఆ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేస్తుండడంతో తక్కువ పెట్టుబడితో, తక్కువ సమయంలో పంటలు చేతికి వస్తుండడంతో రైతులు దొడ్డు రకం వరిధాన్యం పంటలకు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం మిల్లర్స్ నుండి కేజికి 39రూపాయలకు కొనుగోలు చేసి, ఒక రూపాయికి కిలో (ఉచితం) రేషన్ షాపుల ద్వారా ఇస్తుండడంతో, ఆ దొడ్డు బియ్యం ఇతర రాష్ట్రాల నుండి జీవనోపాధి కోసం వచ్చిన ప్రజలు కొనుగోలు చేసి తింటుండగా, ఎక్కువ శాతం బియ్యం అక్రమ బియ్యం వ్యాపారం చేసే బ్రోకర్ల ద్వారా డైరీ ఫాంలు, ఫౌల్ట్రీఫాంలు, పందుల పెంపకందారులకు, హోటల్‌లలో దోసె, ఇతర తినుబండరాలకు రేషన్ బియ్యం సరఫరా అవుతున్నాయి. రేషన్ బియ్యం తినేవారి సంఖ్య కేవలం 10శాతం ఉండడంతో సన్నబియ్యానికి మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడిందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. సన్న వరిధాన్యం నిల్వలు తెలంగాణ ప్రాంతంలోని రైస్ మిల్లులలో లక్షలాది క్వింటాళ్లు మిల్లర్లు బ్లాక్ చేసి, దూర ప్రాంతాలకు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సన్న బియ్యం బయటి ప్రాంతాలకు ఎగుమతి కావడం వల్లనే తెలంగాణ జిల్లాలలో కృత్రిమ కోరత ఏర్పడినట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం ధరలపై దృష్టి సారించి, అన్ని వర్గాల ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గరిబోళ్లను జీవితాలను వెక్కిరిస్తున్న వెల్లుల్లి ధరలు.. మార్కెట్‌లో వెల్లుల్లి ధరలు వింటేనే గరిబోళ్ల కుటుంబాలకు ఘాటు వాసన నశాలాలకు ఎక్కుతుంది. నెల రోజుల క్రితం వరకు 140-180 రూపాయలకు లభించిన అల్లంవెల్లులి ధరలు ఈ రోజు పంటలు దిగుబడిలేదని, ఆకాల వర్షాల వల్ల పంటలు ఇతర రాష్ట్రాలలో దిగుబడి రాలేదన్న సాకుతో వెల్లుల్లి ధరలు ఒక్కసారిగా రిటైల్ మార్కెట్‌లో 250-300 రూపాయలకు వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఒక్కసారిగా ధరలు పెరిగిపోవడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు వెల్లుల్లి ఘాటు భోజనంలో లేకుండానే గడిపే రోజులు వచ్చాంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి ఉల్లిగడ్డ కిలో 60-70 రూపాయలు ధర పలుకుతుండగా, వెల్లుల్లి ధరలు ఒక్కసారిగా పెరిగి పేదోళ్ల జీవితాలను వెక్కిరిస్తున్నట్టు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. నిత్యవసర ధరల పెరుగుదలపై పాలక ప్రభుత్వాలు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితులపై ఆరా?

మొదటి పేజీ తురువాయి..

సింగరేణి కాలరీస్ సంస్థకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు అంటే 2014-15 ఆర్థిక సంవత్సరం నాటికి సింగరేణి కాలరీస్ సంస్థ సుమారు 3500 కోట్ల రూపాయలు మిగిలిన ధనంగా ఫిక్స్‌డ్ బాండ్లు, బ్యాంక్ బ్యాలెన్స్ ఉన్నాయని కార్మిక సంఘాల నేతలు, సీనియర్ కార్మికులు అంటున్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి వచ్చిన రెండు, మూడు సంవత్సరాల కాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న జెన్‌కో, ట్రాన్స్ కోలాంటి విద్యుత్ సంస్థలకు బకాయిలు పెరిగినట్లు కనబడుతుంది. ఈ బకాయిలు మెల్ల మెల్లగా (15000+12000=29000) కోట్ల రూపాయలకు చేరాయని సింగరేణి సంస్థలోని ప్రముఖ కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో అయితే కార్మికులకు వేతనాలు చెల్లించే సమయం వస్తే సింగరేణి ఉన్నత అధికారులు బకాయిలు వసూలు రాక పోవడంతో బయటకు పోయి అప్పులు తేవాల్సి వస్తుందని అధికారులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఇక్కడి అధికార వర్గాలలోనూ కార్మిక సంఘాల నాయకులు సైతం బాహాటంగానే అంటున్నారు. జరిగిన బొగ్గు ఉత్పత్తిని సరఫరా చేశారు. అలాగే జైపూర్ పవర్ ప్రాజెక్ట్‌లో జరిగిన విద్యుత్ ఉత్పత్తి సరఫరా చేసినప్పటికీ ఈ రెండు కూడా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న సంస్థలు అయినందు వలన రెండు సంస్థలు కూడా సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించలేకపోయారని, నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని కోరనున్నట్లు పలువురు భావిస్తున్నారు. ఈ పెద్ద మొత్తంలో పెరిగిన బకాయిలకు కారకులు ఎవరనేది తేల్చుకోవడానికి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలుస్తుంది. రాష్ట్రంలో పది సంవత్సరాల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం జవాబుదారీ తనంగా వ్యవహరించాలని కూడా ప్రస్తుత ప్రభుత్వ అధికారులు, పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి 2015 జనవరి 1వ తేదీ నుంచి సింగరేణి కాలరీస్ సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నది నడిమెట్ల శ్రీధర్ ఉన్నారు. 2015వ సంవత్సరంలో బాధ్యతలుచేపట్టిన శ్రీధర్ వాస్తవానికి 2016 డిసెంబర్ వరకు ఆయన పదవీ కాలం ఉండగా, ఆయనకు ప్రస్తుత ప్రభుత్వం ఎప్పటికప్పుడు పదవీ కాలాన్ని పెంచుతూ వచ్చింది. ప్రస్తుత సింగరేణి సంస్థ సిఅండ్ఎండి పదవీ కాలం ఈ డిసెంబర్ 31వ తేదీ వరకు ఆయన పదవీ కాలం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో ఉన్నత పదవీ బాధ్యతలు నిర్వహించిన వారి నుంచి ఏదైనా అవకతవకలు జరిగినా మరేదైనా వివాదాలు ఉన్నాయని అనిపించిన ప్రభుత్వం ఆయా చైర్మన్ హోదాలో





ఉన్న వారు పదవీకి రాజీనామా చేసిన సంబంధిత కాలంలో జరిగిన అంశాలపై పూర్తి స్థాయిలు వివరాలు ఇవ్వాలని సంబంధిత అధికారులు రాజీనామాలను కూడా ఆమోదించకుండా వివరాల కోసం అధికారులను ప్రశ్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థలో పేరుకుపోయిన 29వేల కోట్ల రూపాయలపై సంబంధిత అధికారులను వివరణ కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ బకాయిల అంశంపై సింగరేణిలో కార్మికులు, అధికారులు సైతం అత్యంత ఆసక్తిగా ఎదరు చూస్తున్నారు.

**29వేల కోట్ల రూపాయల బకాయిలకు కెసిఆర్ ప్రభుత్వం, సింగరేని చైర్మన్ బాధ్యత వహించాలని**

**- కార్మికులకు జవాబు చెప్పాలి: ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

సింగరేణి సంస్థకు భారీ మొత్తంలో 29వేల కోట్ల రూపాయలు బొగ్గు, విద్యుత్ బకాయిలు ఉండటానికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ బాధ్యత వహించి, కార్మికులకు వివరలు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న జెన్‌కో, ట్రాన్స్‌కో లాంటి సంస్థలు బకాయిలు ఎందుకు పడ్డాయి వాటి వివరాలు తెలియజేప్పే నైతిక బాధ్యతలు సంబంధిత అధికారులు చెప్పాలి. సింగరేణి సంస్థకు చెందిన డబ్బులు ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి వాడుకోలేదని, కెసిఆర్ ఎందుకు ఆపారా.. వాడుకున్నారా... అనే విషయం స్పష్టం చేయాలని, సింగరేణి సంస్థకు 29వేల కోట్ల రూపాయలు ఉంటే కొత్త బొగ్గు గనులు ఏర్పడేది. కొత్తగా యువకులకు ఉద్యోగాలు లభించేది. ఇదంతా కెసిఆర్, శ్రీధర్ వివరాలు తెలపాలి.

## రాజన్నను దర్శించుకున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్

మొదటి పేజీ తురువాయి..




దర్శనానంతరం నాగిరెడ్డి మండలంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ సిఐ కరుణాకర్, ఆలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, గోలి శ్రీనివాస్ తదితరులున్నారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

**మంథని - ప్రభాతవార్త:** పాఠశాలలో విద్యార్థుల సమ గ్రాభివృద్ధికోసం ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు అంకిత భావంతో కృషిచేయాలని అదేవిధంగా కృత్యాదార విధానంతో పాఠశాల తరగతి భోధన చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైమరీ టీచర్ స కాంప్లెక్సు మీటింగ్‌లో ఉపాధ్యాయులు ప్రదర్శించిన టిఎల్ఎం ద్వార విద్యాబోదనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు 5అంశాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల పాఠశాల అభివృద్ధి తోడ్పాడాలన్నారు. జిల్లాలో ఉపాధ్యాయుల కృషితోనే తొలిమెట్టు విజయవంతమైందన్నారు. ఉపాధ్యాయులందరు ఆత్మసాక్షిగా పట్టుదలతో పనిచేస్తే మనం పనిచేసే పాఠశాల స్థాయి మరింత ఉన్నంతగా పెరుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం 5 అంశాలను ప్రధానంగా తీసుకుని జిల్లా స్థాయి యం త్రాంగంతో కలసి వాటిని అమలు దిశగా కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్తుల హజరు శాతంపైన ప్రతే ్యక దృష్టి సారించి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హజరు అయ్యేవిధంగా చూడాలన్నారు. బేస్‌లైన్ టెస్టు నిర్వహించి విద్యార్థుల సామార్థ్యం ఆధారంగా బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులందరు హజరుపైన దృష్టిసారించాలన్నారు. సెలవులపైన వెలుతున్న ఉపాధ్యాయులు ముందస్తుగా సెలవులను మంజూరు చేయించుకోవాలన్నారు. తరగతిగదుల్లోని భోధన విద్యార్థులు చేసే కృత్యాలను తల్లిదండ్రులకు వాట్సప్ గ్రూపుల ద్వార పంపించాలన్నారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో విద్యార్థుల యాక్టివిటీలను తల్లిదండ్రులకు తెలియజేసినపుడే వారికి పాఠశాలపైన నమ్మకం కుదురుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, అకాడమిక్ మానిటరింగ ఆఫీసర్ పిఎం షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్‌కుమార్, కాంప్లెక్సు హెచ్ఎంలు,సిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంటరీ పరిధిలో 7 నియోజకవర్గాలైన కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్ హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్లా, పిఓ, ఎపిఓ, ఓపిఓల ట్రాన్స్ పోర్టేషన్, ఎన్నికలకు సంబంధిచిన నోడల్ అధికారుల నియామకం అందుకు కావాల్సిన మౌళిక వసతులను సమీక్షించారు. జిల్లా ఎలక్షన్ మెనేజ్‌మెంట్ ప్లాన్ నిర్వహించి ఎన్నికల సంసిద్ధతపై సమీక్షించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు మ్యాన్ పవర్ మెనేజిమెంట్ ఏ విధంగా ఉండాలో చూసుకోవాలని, పార్లమెంటరి నియోజకవర్గం పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు లేదా ప్రతినిధులతో సమీక్షించి 2 కిలోమీటర్లు కన్న ఎక్కువ దూరంలో పోలింగ్ కేంద్రాలు ఉన్న, లేదా 13 వందల కన్న ఎక్కువ మంది ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్నవాటిని గుర్తించి కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. అన్ని నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాల పరిధిలో మరణించి, బదిలి అయిన, డూప్లికేట్ మొదలైనవి లేకుండా పకడ్బంది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, హుస్నాబాద్ ఆర్డిఓ బెన్ సలాన్, సిరిసిల్లా ఆర్డిఓ ఆనంద్ కుమార్, వేములవాడ ఆర్డిఓ మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

**-పేకాట ఆడుతూ పట్టుబడ్డ 8 మందిపై కేసు నమోదు**

**-రూ.23,600ల నగదు స్వాధీనం**

**-పేకాట ఆడిన,నిర్వహణ స్థావరాలు ఏర్పాటు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధరూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారు సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 23,600/- రూపాయలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేకాట ఆడుతూ జీవితాలను నాశనం చేసుకోవద్దని, జూదం ఆడి డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశ ఉండకూడదని దీనివల్ల ఎక్కువ శాతం నష్టమే ఉంటుందని అభిప్రాయపడ్డారు. పేకాట ఆడుతూ పట్టుబద్ద, నిర్వహణ స్థావరాలు ఏర్పాటు చేసిన వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



# డాక్టర్‌కు డాక్టర్ కంటి పరీక్ష

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కంటి పరీక్షలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వృత్తిరీత్యా ఇద్దరు డాక్టర్లే, ఇద్దరు ఎమ్మెల్యేలే. ఇద్దరు వారి వారి పనుల్లో నిత్యం బిజిగా ఉండేటోళ్లే. నిత్యం పేషెంట్లకు పరీక్షలు చేస్తుండటం సర్వసాధారణమైన విషయం. కానీ ఇలా ఒక డాక్టర్ ఇంకొక డాక్టర్‌ను పరీక్షించడమే విశేషం. దీనికి వేదిక అయింది జగిత్యాల పట్టణంలోని పావని కంటి వైద్యశాల. ఇటీవలే తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసిన సందర్భంలో కోరుట్ల ఎమ్మెల్యేకు జగిత్యాల ఎమ్మెల్యే ఇలా కంటి పరీక్షలు నిర్వహించారు.

## తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమం అమలు చేయాలి

**క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి**

ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :



పాఠశాలల్లో తొలి మెట్టు, ఉన్నతి, లక్ష్య కార్య క్రమాలను ప్రధానో పాధ్యాయులు, ఉపా ధ్యాయులు పక్కాగా అమలు చేయాలని ములు గు జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని దేవగిరిపట్నం ఉన్నత పాఠశాల, పత్తిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఉన్నతి, తొలిమెట్టు అమలు తీరును పరిశీలించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు తొలిమెట్టు రికార్డుల నిర్వహణ, డైరీలు, లెసన్ ప్లాన్‌లు పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతి, తొలిమెట్టు ఫలాలు క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేరేలా కృషిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతిరోజు ప్రధానోపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుడి తరగతి గదిని పరిశీలించాలని, స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి డిసెంబర్ లోగా సిలబస్ పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# ఆపదలో అందరిని ఆదుకున్న సీతక్క

వెంకటాపూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

ఆపదలో అందరిని ఆదుకున్న మానవతా మూర్తి మంత్రి సీతక్క అని పాలంపేట గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు తడండ్ల గోపాల్ అన్నారు. మండలంలోని పాలంపేట గ్రామంలో ఆయన ప్రభాతవార్త విలేకరితో మాట్లాడుతూ మొదటి నుండి కాంగ్రేస్ పార్టీలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి గత 35 ఏళ్లుగా పార్టీని పట్టుకొని ఉన్నామని అన్నారు. తన జీవితంలో కాంగ్రేస్ పార్టీ పట్ల ఉన్న అభిమానంతో నాటి నుండి నేటి వరకు పార్టీ మారలేదని ఆయన పేర్కొన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడి, ప్రజల కష్టమే తన కష్టంగా భావించే సీతక్క ములుగు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిందని తెలిపారు. ప్రతి పక్షంలో ఉన్నప్పటికీ సీతక్క కరోనా సమయంలో అడవుల్లో గుట్టలు ఎక్కుతూ దిగుతూ నిరుపేద ప్రజలకు నిత్యావసర వస్తువులు, దస్తువులు అందించి తన ఔదార్యాన్ని చాటుకుందని ఆయన పేర్కొన్నారు. ఊహించని రీతిలో రాష్ట్రంలో అధిక మొత్తంలో కాంగ్రేస్ పార్టీకి 65 స్థానాలు రావడం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడానికి సీతక్క టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్రంలో పర్యటించడం జరిగిందని ఆయన వివరించారు. ములుగు ప్రాంతంలో ఏజెన్సీ గిరిజన ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభిమానం చూరగొన్న డా. దనసరి అనసూయ సీతక్క భారీ మెజార్టీతో గెలుపొంది, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి , స్త్రీ శిశు సం క్షేమ శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం మనందరం పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యఫలమని ఆయన తెలిపారు. మంత్రిగా ములుగు ప్రాంతంలో నెలకొన న్న సమస్యలను ఆమె పరిష్కరించి న్యాయం చేస్తుందని తడండ్ల గోపాల్ పేర్కొన్నారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చినప్పటికీ అభివృద్ధిలో ఏ మాత్రం ముందుకు పోలేదని తెలిపారు. కాంగ్రేస్ ప్రభుత్వం లో మంత్రి సీతక్క పట్టుదలతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రామప్ప దేవాలయం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందని ఆయన ఆకాంక్షించారు. గ్రామానికి చెందిన ప్రజలు, చిరువ్యాపారులు ఏ మాత్రం నిరాశ చెందకుండా ఉండాలని, మనకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని గోపాల్ పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఔదార్యం

**-సహచరుడి కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం**

చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన చర్లపల్లి రాజు గుండెపోటుతో మరణించాడు. రాజు దశదినకర్మ మంగళవారం నిర్వహించారు. మృతుడు రాజు కుటుంబానికి అండగా నిలిచేందుకు తన సహచరులు 2001-2002బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఉపక్రమించారు. ఈమేరకు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఏరుకొండ రాజేందర్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, శ్రీనివాస్, రాజు, శ్రీధర్, శ్రీనివాస్, అశోక్, మహేష్, చిరంజీవి, సంతోష్, మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# రైస్ మిల్లు పై విజిలెన్స్‌దాడులు

**-పీడీఎస్ బియ్యం పట్టివేత**

**-రైస్ మిల్ సీజ్**

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని వినాయక రైస్ మిల్లు పై విజిలెన్స్‌దాడులు నిర్వహించారు. మంగళవారం మిల్లుకు పీడీఎస్ బియ్యం వస్తున్నాయనే పక్కా సమచారం మేరకు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 38 క్వింటాళ్ల 41 కిలోల బియ్యం పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. పీడీఎస్ బియ్యం తీసుకవచ్చిన వాహనం సీజ్ చేయడంతో పాటు, వినాయక మిల్లును సీజ్ చేసి, దానికి ఎదురుగా ఉన్న ఉమమహాశ్వర రైస్ మిల్లుకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. ఈ దాడుల్లో డీటీసీఎస్ రవీంద్రచారీ, విజిలెన్స్ సీఐ అరుణకుమార్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కటకం మృత్యుంజయం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం మంగళవారం రాష్ట్ర వ్యవసాయ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకంక్షలు తెలిపారు. మంత్రి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే విజయ రమణా రావుకు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జీవో జిల్లా నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మంగళవారం టిఎన్‌జీవో జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు, మండల అధికారులు కలిసి ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారరు. ఈ సందర్భంగా విజయ రమణా రావు మాట్లాడుతూ వివిధ శాఖల ఉన్నతాధికారులు, మండల అధికారులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోల జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, ఏదుల్ల ప్రవీణ్ కుమార్, రాజేష్, ప్రభాకర్ తదితరులున్నారు.

# 14న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**దివ్యాంగులకు ములుగులో క్రీడా పోటీలు**

**జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత**

ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

డిసెంబర్ 14న అంతర్జాతీయ వికలాంగులు, వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ఉదయం 8 గంటలకు ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత తెలిపారు. దివ్యాంగులకు నిర్వహించు ఆటల పోటీలు పరుగు పందెం, షాట్ పుట్, చెస్, క్యారమ్స్, జావెలిన్ త్రో, వీల్ చైర్, ట్రయి సైకిల్ పందెం లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సమస్త దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం హర్షణీయం

**-ఎమ్మెల్యే సతీమణి కవ్వంపల్లి అనురాధ**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
ఎన్నికల వాగ్దానంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో ధైర్యంతో ఆర్టీసీలో మహిళలలకు ఉచిత ప్రయాణ మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షనీయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సతీమని డాక్టర్ కవ్వంపల్లి అనురాధ అన్నారు.సోనీయ గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో గెలిపించి ప్రభుత్వాన్ని బహుమతిగా ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.ఆధారుకార్డు చూపెడితే రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు న్నారు. సోమవారం కవ్వంపల్లి అనురాధ గారు హైదరాబాద్ నుండి అలుగునూర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము,తల్ల కిరణ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి స్వాగతం పలికారు.



## టీఆర్టీఎఫ్ రాష్ట్ర అదనపు కార్యదర్శిగా రణదీర్


**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం, ఎన్నికలు ధర్మపురి పట్టణంలో మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికలో కోరుట్లకు చెందిన గంగుల రణదీర్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన రణదీర్‌ను జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, శ్రీనివాస్‌లు అభినందించారు. నూతనంగా ఎన్నికైన రణదీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు మూడు పెండింగ్ డీఏలను, పీఆర్సి ఏరియర్స్, ఇతర పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి కోరారు. విద్యారంగా సమస్యలు పరిష్కారాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదించుటకు కృషి చేస్తానని, సంఘ బలోపేతానికి పాటుపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడూరి సతీష్‌గౌడ్, పవన్‌కుమార్, రాజగంగారాం, రాంప్రసాద్, భూమేశ్వర్, మూర్తి, సత్యనారాయణ, లక్ష్మీకాంతం, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## క్లీన్ టాయిలెట్ క్యాంపియన్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




స్వచ్ఛ భారత్‌లో భాగంగా డిసెంబర్ 5నుండి 25 వరకు క్లీన్ టాయిలెట్ క్యాంపియన్ నిర్వహణలో భాగంగా పట్టణంలోని కల్లూర్ రోడ్‌లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌కి చెందిన విద్యార్థులు క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్ అనే అక్షరాల మాధిరిగా నిలబడి టాయిలెట్ క్యాంపెయిన నిర్వహించారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా పట్టణంలోని ప్రజలు, పరిసర ప్రాంతాల నుండి కోరుట్ల వచ్చే వారు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్స్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మానకొండూర్ ఎమ్మెల్యే

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి యంపీటీసీ ఆకుల నర్సింగరావు తండ్రి గారు అల్గునూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు,మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్య తల్లి ,పోరండ్ల సింగిల్ విండో డైరెక్టర్ రమణారెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు.మృతికి గల కారణాలు అడిగితెలుసుకున్నారు.తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు..

## పశువైద్య కళాశాలలో గొల్ల, కుర్మ రైతులకు ఒక రోజు శిక్షణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



పివి.నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్యశాల, పశుపోషణ విభాగం కోరుట్ల ఆధ్వర్యంలో జీవాల పోషణ, పెంపకం -నూతన విధి విధానాలు అనే అంశంపై కోరుట్ల, రాయికల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన గొల్ల, కుర్మలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవరావు, డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవాల పోషణలో శాస్త్రీయ పద్ధతులు పాటించి రైతులు అధిక లాభాలను పొందవచ్చున్నారు. జీవాల పెంపకంలో నూతనంగా పద్ధతుల్లో పోషణ పెంపకంలో పాటించాల్సిన మెలకువలను, వ్యాధుల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు పరుశురాములు, శుశ్మ, రవికాంత్, రమ్య, అధ్యాపకులు, సిబ్బంది మల్లారెడ్డి, వంశీధర్‌రావు, రాజన్న, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## ధర్మపురి ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

**కథలాపూర్, ప్రభాతవార్త**



ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, ఉపాధ్యక్షువు కాశవాత్రి వంశీలు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధారపు తేజ, బొమ్మెన ప్రశాంత్, వినయ్, ప్రణయ , సందీప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం ను పరామర్శించిన రసమయిబాలకిషన్

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
తుంటి ఎముక ఆపరేషన్ చేయించుకొని హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నమాజీ సీఎం కేసీఆర్‌ను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయిబాలకిషన్ పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని అన్నారు.

# కోరుట్ల వార్త



## బీఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం

**రాయికల్, ప్రభాతవార్త**



పట్టణంలోని వర్తక సంఘంలో రాయికల్ మండల, పట్టణ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకున్న అధైర్యపడవద్దని, జగిత్యాల నియోజకవర్గంలో కార్యకర్తలకు అనునిత్యం అండగా ఉంటామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వ ద్వారా ప్రభుత్వ పథకాలు అందేవిధంగా బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని నాయకులు, కార్యకర్తలకు ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖోఖోలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి శాలినికి అభినందన

**కథలాపూర్, ప్రభాతవార్త**



నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ గ్రామంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖోఖో జూనియర్స్ బాలికల విభాగంలో మండలంలోని అంబారిపేట్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన తోకల శాలిని పాల్గొని ప్రతిభ చూపింది. కాగా ఆ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్‌రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వాసాల రాజు, సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఎంపీటీసీ గంగరాజం, ఎస్ఎంసీ చైర్మెన్ ధాత్రిక ఉమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం

**రాయికల్, ప్రభాతవార్త**
మండలంలోని చెర్లకొండాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవుని రవి తల్లి, మాజీ సర్పంచ్ దేవని నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తాం

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం,క్రీడల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు బహుమతుల ప్రధానం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 15272 మందికి 4 వేల చొప్పున పెన్షన్ బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఇవ్వడం జరిగింది. దేశంలో ఎక్కడా ఇంత పెద్ద మొత్తంలో ఎక్కడాలేదు.దివ్యాంగుల పక్షాన నిలబడి పెన్షన్ పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిది.ఒక కుటుంబంలో మానసిక అంగవైకల్యం ఉంటే ఆ కుటుంబం అంతా భాధలో ఉండి ఇబ్బంది పడతారు.తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు 2 లక్షల వరకు లోన్స్ కూడా ఇవ్వడం జరిగింది.ప్రతిపక్షంలో ఉన్న ప్రజల పక్షాన,దివ్యాంగుల పక్షాన ఉండి పోరాడుతాం.సదరం క్యాంప్ ఏర్పాటు చేసి ధృవ పత్రాలు లేని వారికి ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. నూతన కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల కోరిక మేరకు కార్యాలయం 7వ నంబర్ రూమ్ ఇప్పించడం జరిగింది. దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి నర్సయ్య,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,రోటరి క్లబ్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని సభ్యులు

**ఆలస్యంగా ప్రారంభించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం**



ధర్మపురి,ప్రభాతవార్త :

మండలంలోని ప్రధాన సమస్యలతో పాటు ఇతర సమస్యలను గుర్తిస్తూ,వాటిని పరిష్కరించుకునేందుకు నిర్వహించుకునే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యులు సమయపాలన పాటించకపోవడంతో సుమారు రెండు గంటలకు పైగా ఆలస్యంగా ప్రారంభించారు.ధర్మపురి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపిపి చిట్టిబాబు అధ్యక్షతన మండల పరిషత్ సభ్య సమావేశాన్ని నిర్వహించగా,జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సర్వసభ్య సమావేశం ఉదయం 10.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని,ఒకరోజు ముందుగానే అధికారులు సభ్యులకు, సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.కాగా సమావేశానికి అధికారులు సమయానికి హాజరైనప్పటికీ మధ్యాహ్నం 12.30 వరకు సైతం కోరం సభ్యులు లేకపోవడంతో సమావేశం ప్రారంభించడానికి వేచిచూశారు.చివరగా సమావేశాన్ని వాయిదా వేయాల్సి ఉంటుందని అధికారులు ఆలోచిస్తుండగా, 12.30 తరువాత కోరంకు సరిపడా సభ్యులు రావడంతో మధ్యాహ్నం 12.50 కి సమావేశాన్ని ప్రారంభించారు.సమావేశంలో ఎజెండా కాపీలోని తమ శాఖకు సంబంధించి అంశాలను అధికారులు చదివి వినిపించారు.మిషన్ భగీరథ గురించి అధికారులు సమావేశంలో ప్రస్తావిస్తుండగా గోవింద్‌పల్లి గ్రామ సర్పంచ్ పురంశెట్టి రాజయ్య తమ గ్రామానికి మిషన్ భగీరథ నీటి సరఫరా సరిగా రావడం లేదని,గత కొన్ని నెలల నుండి వారం రోజుల సైతం అంతరాయం లేకుండా నీటి సరఫరా అవడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు.ఆర్ అండ్ బి విభాగం సంబంధించి అధికారులు తమ శాఖపరమైన పనుల గురించి వివరిస్తుండగా కో ఆప్షన్ సభ్యులైన కైసర్ మాట్లాడుతూ రాయపట్నం నుండి వెల్గటూర్ వెళ్లే రాష్ట్ర రహదారిపై పెద్దపెద్ద కుంతలు ఉన్నాయని వాటితో ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు.ఉపాధి హామీ పనులు గురించి ప్రస్తావన రాగా కో ఆప్షన్ సభ్యుడు కైసర్ మాట్లాడుతూ ఉపాధి హామీ అధికారులు పలుచోట్ల ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటినట్లు,నర్సరీలు పెంచుతున్నట్లు చెప్తుండగా అవి ఎక్కడ కనిపించడం లేదని తాము మొక్కలు నాటిన స్థలాలను చూపించాలని డిమాండ్ చేశారు.ఓటర్ జాబితా విషయం గురించి జన సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ లిస్టులో తప్పులు జరిగాయని,రాజారాం గ్రామంలో సుమారు 20 మందికి రెండు పోలింగ్ బూతుల్లో తమ ఓట్లు ఓటర్ లిస్టులో నమోదయ్యాయని సభ దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మార్వో కృష్ణ చైతన్య స్పందించి ఓటర్ లిస్టులో జరిగిన తప్పిదాలను సరిచేయిస్తామని పేర్కొన్నారు.సమావేశం చివరలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మండలానికి సంబంధించి మంజూరైన అభివృద్ధి పనులు ప్రస్తుత ప్రభుత్వంలో అమలు అయ్యేలా చూడాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్‌కుమార్,వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి,వివిధ శాఖల అధికారులు, సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మె బాట పట్టిన గ్రామీణ తపాలా ఉద్యోగులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



దేశ వ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మంగళవారం నుంచి నిరవధిక సమ్మె బాట పట్టారు. పెద్దపల్లి జిల్లా తపాలా కార్యాలయం ఎదుట మంగళవారం గ్రామీణ తపాలా ఉద్యోగులు ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా జిడిఎస్ ఉద్యోగుల పెద్దపల్లి డివిజన్ సెక్రటరీ బ్రాహ్మణపల్లి శంకరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిడిఎస్ ఉద్యోగులను చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరి చేయిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తపాలా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జిడిఎస్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సీనియర్ ఉద్యోగులకు 12, 24, 36 సర్వీస్ కల్పించాలని, 5లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిడిఎస్ ఉద్యోగులు హుజూరాబాద్ బ్రాంచి సెక్రటరీ మాటూరి రాజారత్నం, పెద్దపల్లి డివిజన్ పరిధిలోని జిడిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మురళీనాయక్‌తోనే మానుకోట అభివృద్ధి

కేసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఈ ఎన్నికల్లో మానుకోట ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మురళీనాయక్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధిపథంలో దూసుకుపోనుందని కాంగ్రెస్‌పార్టీ కేసముద్రం మండల నాయకులు స్పష్టం చేసారు. మండలం నుండి మంగళవారం మానుకోటకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు అక్కడ మురళీనాయక్ క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు.

## జగిత్యాల వార్త



# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాలల ఐక్యవేదిక నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం రెండవసారి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువా కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలో రాష్ట్ర ఉపాద్యాక్షులు కొండ ప్రభాకర్,సర్పంచ్ అర్పపల్లి,జిల్లా గౌరవ అధ్యక్షులు కొప్పుల వెంకటరమణ,రచయిత జిల్లా అధ్యక్షులు సురమల్ల సతీష్,టౌన్ గౌరవ అధ్యక్షులు కంటే అంజన్న,జిల్లా ఉప అధ్యక్షులు మద్దెల ఆనంద్,జిల్లా కార్యదర్శి కడమండ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# తపాలా జిడిఎస్ ఉద్యోగుల సమ్మె

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలోని జిడిఎస్ ఉద్యోగులు మంగళవారం నుండి సమ్మె నిర్వహిస్తున్నారు. కనీస వేతనాలు చెల్లించాలని, మరియు వేతన సవరణ చేపట్టాలని, 8 గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రాడ్యూటీ, గ్రూప్ ఇన్సరెన్స్ 5 లక్షలకు పెంచాలని కోరుతున్నారు. 2016 నుండి టిఆర్‌సిఎ రేషనల్ ఫిక్సేసన్‌తో సహా కమాలేష్ చంద్ర కమిటీ సానుకూల సిపార్సులు అన్నింటిని వెంటనే అమలు చేసి, రెగ్యూలర్ ఎంప్లాయిస్‌కు ఇచ్చినట్లు వెయిటేజీ ఇంక్రీమెంట్స్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో జిడిఎస్ ఉద్యోగులు సయ్యద్ షఫీ, ఎండి సలీం, ఫీరోజ్‌ఖాన్, సాయికుమార్, రాజనర్సు, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులను ఆదుకోవాలి

కొత్తగూడ డిసెంబర్ 12 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం ఉచితమని పెట్టడంతో ఆటో డ్రైవర్ల జీవితాలు దయనీయంగా మారాయని, వెంటనే ఆటో డ్రైవర్ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో కొత్తగూడ, గంగారం మండలాల ఆటో డ్రైవర్లు మంగళవారం అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ఆధ్యక్షులు ఎండి అఫ్సర్ మాట్లాడుతూ తాము చదువుకోని ప్రభుత్వ ఉద్యోగాలు రాకనే కుటుంబ పోషణ కొరకు జీవనోపాధి కోసం ఆటోలను ఫైనాన్స్‌లో తీసుకొని జీవితాన్ని వెల్లబుచ్చుకుంటున్నామని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ప్రయాణం మంచిదే అయినప్పటికీ తమ జీవితాలను కూడా ఆలోచించి నెలసరి వేతనం చెల్లించాలి లేదా ఉపాధిని చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ అప్సర్, అజ్మీర రాజన్న,యం కిట్టు, కె సాంబయ్య,నవీన్, ఎ కుమారపస్వామి, తాల్లపల్లి రవి, గర్నెపల్లి కిరణ్, నరేష్ , భార్గవ్, ఇస్మాయిల్ తదితరలు పాల్గొన్నారు.



# కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌కు సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :





డా.కల్వకుంట్ల సంజయ్‌ను ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు మంగళవారం కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం వలన తాము జీవనోపాధి కోల్పోయామని కుటుంబ భారం కష్టమవుతుందని ప్రభుత్వం స్పందించి తమకు అండగా నిలిచేలా అసెంబ్లీలో తమ విన్నపాన్ని వినిపించి తమకు అండగా నిలవాలని ఎమ్మెల్యే సంజయ్‌ని ఆటో యూనియన్ నాయకులు కోరగా... స్పందించిన ఎమ్మెల్యే తప్ప కుండా ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ తప్పకుండా అండగా ఉంటుందని ఆటో కార్మికుల కోసం తప్పకుండా పోరాడుతానని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయ కులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో...**

మెట్‌పల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌ను మెట్‌పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో శాలువతో మంగళవారం ఘనంగా సన్మానించి ఎమ్మెల్యేకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్య క్రమంలో సంఘ అధ్యక్షుడు పులిమామిడి చంద్రయ్య, కార్యదర్శి హనుమాన్లు, చతాహారి రవీందర్, లక్ష్మణ్, గోవర్ధన్ చారి, వెంకన్న, దేవయ్య, చిన్నయ్య, నవీన్, రాజేందర్, రాజశేఖరరాజు, విఠల్, గంగాధర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

**రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...**

మెట్‌పల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌ను రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి మంగళవారం అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు ఏమైనా సమస్యలుంటే తాను ముందుండి పరిష్కారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఎన్.రాజేశ్వర్‌రావు, నందగోపాల్, గంద్ర ఆనందరావు, కొండగట్టు, గంగాధర్, గంగారాంలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో నత్తనడకన అభివృద్ధి పనులు

**-వేగవంతంగా చేపట్టిన పనులు పూర్తి చేయాలి**

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పనులు నత్తనడకన కొనసాగు తున్నాయని చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధితాధికారులు స్పందించి వేగవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2021లో పెద్ద చెరువు మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం కోసం రెండు కోట్ల 80లక్షల నిధులు మంజూరైనప్పటికి చేపట్టిన పనులు ఇప్పటికి పూర్తి కావడం లేదని పనులన్ని అసంతృప్తిగా ఉన్నాయన్నారు. అలాగే 2018లో 11కోట్లతో పట్టణంలోని ఎన్‌హెచ్ 63 రహదారిపై సైడ్ డ్రైన్స్ డివైడర్స్, సెంటర్ లైటింగ్ సిస్టం పనులు ఇంకా పూర్తి కావాల్సి ఉందని, పాత బస్టాండ్ నుండి వెల్లుల్లరోడ్ వరకు డివైడర్ సెంటర్ లైటింగ్ కోసం రూ.1.50కోట్ల నిధులు 2001లో మంజూరై నప్పటికి ఇప్పటి వరకు టెండర్ కాలేదని, ఉర్దూ మీడియం, బంటు పేట పాఠశాల ప్రభుత్వ భవనాల పనులు అసలు ఇంకా పూర్తి కాలేదని విద్యా సంవత్సరం సగం పూర్తయిన చేపట్టిన అభివృద్ధి పనులు అధికారుల, పాలకుల నిర్లక్ష్యం వలన నత్తనడకనే కొనసాగు తున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిధికారులు స్పందించి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లేని పక్షంలో సంబంధితా శాఖకు సంబంధించిన మంత్రుల వద్దకు ఇట్టి విషయాన్ని తీసుకెళ్ళి పనులు రద్దు చేసి కొత్తగా రిటెండర్లు వేయిస్తామని తెలిపారు.

# జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే

**-వృత్తిరీత్యా ఇద్దరు వైద్యులే...ఇద్దరి పేరు ఒకటే**

**-కోరుట్ల ఎమ్మెల్యేకు కంటి పరీక్ష నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



వృత్తిరీత్యా ఇద్దరు వైద్యులే...ఇద్దరి పేరు ఒకటే..ఎమ్మెల్యేగా గెలిచింది ఇద్దరూ ఒకే పార్టీ నుండి వారేవరో కాదు వారే కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా.సంజయ్‌లు. కాగా కోరుట ల్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌ను మంగళవారం జగిత్యాలలో కలిశారు. ఇద్దరు వారి వారి పనుల్లో నిత్యం సమయం తీరికా లేకుండా గడిపేవాళ్ళు. నిత్యం పెషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండడం వారికి సర్వసాధారణమైన విన యం. కానీ ఇలా ఒక డాక్టర్ ఇంకొక డాక్టర్‌ను పరిక్షిం చడమే విశేషం. దీనికి వేదిక అయింది జగిత్యాల పట్టణం లోని పావని కంటి వైద్యశాల. ఇటీవల తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను కలిసిన తరుణంలో కోరుట్ల ఎమ్మెల్యే జగిత్యాల ఎమ్మెల్యే కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యు డు వైద్యుడే వైద్య పరీక్షలు నిర్వహించడం అరుదైన సంఘటనగా నాయకులు, ప్రజలు అభివర్ణించారు.



# బెదిరింపులపై పోలీసులకు ఫిర్యాదు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జగిత్యాలకు చెందిన రంగారావు అనే వ్యక్తులు తనను బెదిరింపులకు గురి చేస్తున్నారాని మెట్‌పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పుల్ల రాజగౌడ్ మంగళవారం మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే ఎన్నికల సమయంలో వాల్ పోస్టర్ల విషయమై కోరుట్ల ఎన్నికల అధికారి, మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వీరిపై కూడా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయమై వారి నుండి తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరుతూ రాజగౌడ్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# వైద్య సేవలో కోరుట్ల ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



వైద్య వృత్తి నుండి రాజకీయాల్లోకి అరంగ్రేటం చేసిన బిఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఓ వైపు నియోజకవర్గ అభివృద్ధిపై దృషి పెట్టి మరోవైపు రోగులకు వైద్య సాయం చేస్తున్నారు. మంగళవారం మెట్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజల సమస్యలు వింటూనే వైద్య సేవల కోసం వచ్చిన రుద్రంగి మండల కేంద్రానికి చెందిన లత అనే మహిళకు వైద్య సాయం అందించారు.

# పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ ఆదేశానుసారం ఇంచార్జి శానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు దుకాణాలలో మున్సిపల్ సిబ్బంది మంగళవారం దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 125 మైక్రాన్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లు వాడినచో రూ.5000ల నుండి రూ.10000వేల వరకు జరిమానా విధించబడునని తెలిపారు. అలాగే దుకాణ యాజమానులకు ప్లాస్టిక్ కవర్ల వాడితే కలిగే నష్టాలను వివరించి జ్యూట్ బ్యాగు వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యసన సాధన అంశాలను పెంపొందించాలి

గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తరగతుల వారీ అకడమిక్ సామ ర్థ్యాల ఆధారంగా అభ్యసన సాధన అంశాలు పెంపొం దించే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని గూడూరు నోడల్ హెచ్‌ఎం చీర భిక్షపతి కోరారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సాంఘీకశాస్త్ర పాఠ్యాంశాలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రతినిత్యం తరగతులకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దాలని కోరారు. పాఠ్యాంశాల బోధనలో టీచింగ్, లర్నింగ్ పద్ధతులు విధిగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుడు చంద్రమౌళి 'ఉన్నతి' ఆధారంగా మాదిరి పాఠాన్ని బోధించి ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో సిఆర్‌పి మహబూబలి, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన ఉన్నతపాఠశాలల సాంఘీకశాస్త్రం బోధించే ఉపాధ్యాయులు హాజరయ్యారు.



# వెంకన్న స్వామికి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే విజన్న

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణా రావు భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మండలంలోని భూపతి పూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మొక్కు కున్న మొక్కును చెల్లించటానికి మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి దేవాలయానికి చేరుకొని 101 కొబ్బరి కాయలను కొట్టి మొక్కును వెంకన్న స్వామికి చెల్లించుకున్నారు. ఆలయ పండి తులు ఎమ్మెల్యే విజన్నకు పూర్ణకుంభంతోస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విజన్న మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గం అందరి సహాయ, సహకారాలతో అభివృద్ధి చేస్తానని, తన గెలుపునకు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భూపతి పూర్ గ్రామంలో విజ్ఞన్నకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, డప్పు చప్పుల్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, నాయకులు సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, ధన్నాయక్ దామోదర్, చక్రధర్, వేగోళం అబ్బయ్య తదితరులున్నారు.

## బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి టిబిజికెఎస్‌ను గుర్తింపు సంఘంగా గెలిపించాలని ఆర్జీ 2 యూనియన్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ కార్మికులను కోరారు. సింగరేణి ఆర్జీ 2 వకీలుపల్లి కార్యకర్తల మీటింగ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కుల కాపాడాలన్న, మరిన్ని హక్కులు సాధించబడాలన్న టిబిజికెఎస్‌తోనే సాధ్యమని, ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో మరోమారు టిబిజికెఎస్‌ను గెలిపించాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవా వెంకటేశం, అయిలి సత్యం, మల్లికార్జున్, సంపత్, అనిల్ రెడ్డి, సిరిశెట్టి రాములు, బాబు రావు, సాదుల సంతోష్, రాకేష్, వెంకట్రావ్, మహేందర్, శ్రీనివాస్, అశోక్, నగేష్, రాజు, నాగార్జున, కుమార్, కోల శ్రీకాంత్, బేతి రవితేజ తదితరులున్నారు.

## నిరంతరం పోరాడుతున్న సిఐటియుని గెలిపించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో ఉదయించే సూర్యుడు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై ఫిట్ కార్యదర్శి శివరాంరెడ్డి అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, ఎర్రవెల్లి ముత్యం రావు, నాయకులు మేదరి సారయ్య, మండే శ్రీనివాస్, జె.గజేంద్ర, ఆసరి మహేష్, వంగల శివరాంరెడ్డి, బూరుగుల రాములు, దుర్గాప్రసాద్, వంగల రాములు, దాసరి సురేష్, సాయికృష్ణ, సాగర్, నంది నారాయణ, బండారి సత్తి, జలగం సత్యనారాయణ రావు, రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు.

## సింగరేణిలో యువతకు ఉద్యోగ అవకాశాలకై కృషి చేస్తాం

### - సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో నూతన బొగ్గు గనులు ప్రారంభించి యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తామని, ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను గెలిపించాలని అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనిపై మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం, పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల హక్కుల సంరక్షణ, కార్పొరేట్ విద్య, వైద్యం కోసం కృషి చేస్తామని తెలిపారు. సింగరేణిలో పూర్వ వైభవం తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తామని, ఈ సారి జరిగే ఎన్నికల్లో బిఎంఎస్‌కు ఒక్క అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు వై.సారంగపాణి, మాదాసు రవీందర్, బీమునిపల్లి నారాయణ, మాదాసు రవీందర్, బీమునిపల్లి నారాయణ, సాయవేని సతీష్, గంగిశెట్టి నర్సింహులు, తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, కృష్ణమూర్తి తదితరులున్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం హుస్నాబాద్‌లో చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. మాజీ జడ్పిటిసి సభ్యులు పొద్దుపొడువు లింగారెడ్డి, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ఏనగంటి శంకర్, ద్యైత కుమార్ తదితరులు మంత్రి పొన్నంను కలిశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా హుస్నాబాద్ నియోజక వర్గానికి వచ్చిన పొన్నం ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించారు. అంతటి అన్నయ్య గౌడ్, నాయకులు సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, ధన్నాయక్ దామోదర్, చక్రధర్, వేగోళం అబ్బయ్య తదితరులున్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## విద్యా సామాజిక విలువలు పెంపొందించేందుకు కృషి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



విద్యార్థులు,యువతలో సామాజిక విద్య విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తాన్నాని బెటాలియం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి అన్నారు.ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30రోజుల శిక్షణ పొందిన తిరుపతి వ్యవస్థపకులు గంప నాగేశ్వర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందు కున్నారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పాఠశాలలో కాలేజిలలో విస్తృతమైన అవగాన కార్యక్రమాల ద్వారా విద్యార్థులను యువతను మరింత సన్మార్గంలో నడిచేలా చైతన్య పరచడానికి కృషి చేస్తానని అన్నారు.

## ఎస్ఆర్ఎస్‌పి నీటిని విడుదల చేయండి

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఆర్ఎస్‌పి నీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రబీ పంటలకు వరి మొక్కజొన్న పంటలకు నవంబర్ నెల నుండి అనుకూల సమయమని అధికారులు స్పందించి ఎస్ఆర్ఎస్‌పి నీటిని విడుదల చేస్తే పంటలు రైతుల చేతికి అందుతాయని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం ఉపాధ్యాక్షులు వెంకటిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కల్లెం భూంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యేను కలిసిన కాంపెల్లి సతీష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి, అంబేద్కర్ చిత్ర పటాన్ని బహుకరించిన శుభాకాంక్షలు తెలిపారు. మానకొండూర్ నియోజక వర్గంలోని నేదునూరు గ్రామంలో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూమిని ప్రభుత్వం సేకరించిందని, ఆ భూమిలో పవర్ ప్రాజెక్ట్ నెలకొల్పలేదని వారి తెలిపి, పవర్ ప్రాజెక్ట్ నెలకొల్పాలని కోరారు. అదేవిధంగా మానకొండూర్ నియోజక వర్గంలో లేదర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మానకొండూర్ నియోజక వర్గం అభివృద్ధి చెందేలా చూడాలని ఎమ్మెల్యేను సతీష్ కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌ల సహకారంతో మానకొండూర్ నియోజక వర్గంను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారని సతీష్ తెలిపారు.

# సఖీ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సఖీ సెంటర్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం కేంద్రం రంగంపల్లిలో గల రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్ ఆవరణలో నిర్మిస్తున్న సఖీ సెంటర్ భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. మహిళలపై జరుగుతున్న హింసను నిరోధించేందుకు, బాధిత మహిళలకు అండగా ఉండేందుకు ఉపయోగపడే సఖీ వన్ స్టాఫ్ సెంటర్ భవనం చుట్టూ ఆవరణ ఆహ్లాదకరంగా ఉండాలని, ప్లాన్‌ను పరిశీలించి భవనం పరిసరాలలో ఏర్పాటు చేయాల్సిన కాంపౌండ్ వాల్, కిచెన్ రూం, భద్రత పరంగా కిటికీలకు గ్రిల్స్, గేట్, డ్రైనేజీ ఏర్పాట్లు, టాయిలెట్స్, మహిళలకు ఆహ్లాదకరంగా అనిపించే పెయింటింగ్స్ గోడలపై ఏర్పాటు చేయాలని తెలిపారు. భవనం వెనుక భాగంలో ఖాళీ స్థలంలో ఓపెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు, పూలమొక్కలు పెంచడం, తదితర కార్యక్రమాలు చేయించి ప్రశాంత వాతావరణం ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. భర్త వేధింపులు, గృహ హింస, వరకట్నం వేధింపులు, తదితర బాధిత అంశాలపై వచ్చిన మహిళలకు కౌన్సెలింగ్ చేసి వారిలో మానసికంగా వికాసం పెంపొందించి, ఆహ్లాదకరంగా ఉండేలా



పరిసరాలను, మహిళలతో పిల్లలకు కిడ్స్ రూమ్, ఆట బొమ్మలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, పిఆర్ డిఈ శంకరయ్య, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, పెద్దపల్లి సిడిపిఓ కవిత, సూపర్ వైజర్ ప్రేమలత తదితరులున్నారు.


# చేనేత కళాకారుని అద్భుత నైపుణ్యం

**- జకార్డు మగ్గంపై బంగారు చీర తయారీ**

**- లక్షా 80 వేల రూపాయలు..4 గ్రాముల బంగారు జరీ**

**- యువ కళాకారుడు వెల్డి హరిప్రసాద్‌కు పారిశ్రామికవేత్త ఆర్డర్**

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** సిరిసిల్ల చేనేత కళాకారుడు తన కళా నైపుణ్యాన్ని చాటుతున్నాడు. మారుతున్న అభిరుచులకు అనుగుణంగా తన నైపుణ్యాన్ని మార్చుకుంటూ అద్భుతాలు సృష్టిస్తూ ముందుకు సాగుతున్నాడు. రంగుల రంగుల వస్త్రాలు, చీరలు నేయడం యువ చేనేత కళాకారుడు హరిప్రసాద్ సొంతం. అగ్గిపెట్టెలో ఇమిడే చీర, దబ్బనంలో దూరే చీరను తయారు చేసి రికార్డు సృష్టించాడు. ఇటీవల పట్టు పీతాంబరాలతో నేసిన చీరను అప్పటి ప్రభుత్వం నుంచి భద్రాద్రి సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అందించాడు. సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటకు చెందిన చేనేత కళాకారుడు వెల్డి హరిప్రసాద్ తెలంగాణలోనే మొదటిసారి బంగారంతో పట్టు చీరను తయారు చేశాడు. ఎలక్ట్రానిక్ మగ్గం జకార్డును హరిప్రసాద్ సొంతంగా తయారు చేసుకుని దానిపై పట్టు చీరను నేశాడు. డబుల్ పేటి మగ్గం ప్రత్యేకతలు తెలుసుకున్న మహారాష్ట్ర పుణేకు చెందిన ఓ పారిశ్రామిక వేత్త ఇచ్చిన ఆర్డర్‌తో గత నెల రోజుల నుంచి చీరను



రూపొందిస్తున్నాడు. ఒక లక్ష 80 వేల రూపాయలతో 4 గ్రాముల బంగారు జరీతో పట్టు చీరను అందంగా తీర్చిదిద్దుతున్నాడు. త్వరలో బంగారు పట్టు చీరను ఆర్డర్ ఇచ్చిన పారిశ్రామిక వేత్తకు ఇవ్వనున్నట్లు హరిప్రసాద్ తెలిపాడు. ప్రస్తుతం చేనేత కళాకారులు అంతరించిపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం సహాయం చేస్తే ఇంకా అద్భుతాలు సృష్టించే అవకాశం ఉందని తెలిపాడు. తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తే తాను మరికొంత మందిని చేనేత కళాకారులను తయారు చేస్తానని తెలిపాడు. బంగారు పట్టు చీర తయారు చేసిన వెల్డి హరిప్రసాద్‌ను పలువురు అభినందిస్తున్నారు.





# నిర్లక్ష్యంలో ఇల్లంతకుంట సహకార సంఘం

**- జాడ లేని సొసైటీ ట్రాక్టర్..చెట్ల పొదల్లో వడ్ల సీడింగ్ యంత్రం**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతుల అవసరాల కోసం సంఘం నుండి వెచ్చించిన యంత్రాలను కార్యాలయ సిబ్బంది పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో యంత్రాలు మూలనపడుతున్నాయి. ఆఫీస్ వెనుకభాగంలోని చెట్ల పొదల్లో కొన్ని రోజుల నుండి వడ్లను సీడ్‌గా మార్చే యంత్రాన్ని వదిలేయడంతో, మిషన్ తుప్పు పట్టి పాడైపోతున్న పట్టించుకోవడం లేదు. వ్యవసాయం చేసుకునే రైతులకు ట్రాక్టర్ అద్దెకు ఇవ్వాలనే లక్ష్యంతో ఆఫర్‌లో తక్కువ ధరకే కొత్త ట్రాక్టర్, రోటవేటర్‌లను సంఘం ద్వారా కొనుగోలు చేశారు. మూడు సంవత్సరాల వరకు బాగానే నడిచిన ట్రాక్టర్, అద్దె సరిగ్గా ఇవ్వలేరంటూ కార్యాలయ సిబ్బంది ట్రాక్టర్‌ను పక్కన పడేసారు. కొంతమంది రైతులు ట్రాక్టర్ అద్దెకు కావాలంటూ సిబ్బందిని నిలదీయగా ట్రాక్టర్ పేపర్లు సరిగ్గా లేవని, అద్దెకు ఇవ్వడం కుదరదని సిబ్బంది తేల్చి చెప్పారని రైతులు తెలిపారు. ట్రాక్టర్‌తో వచ్చిన రోటావేటర్, వరినాటు యంత్రంను కార్యాలయం ముందు వదిలేసి ట్రాక్టర్‌ను కనబడకుండా మాయం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మైన్స్ రెస్క్యూ పోటీలలో మహిళా జట్టు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో 52వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో రెండవ రోజు మంగళవారం హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ కంపెనీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా జట్టు వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ దన్బాద్ వారి దిశానిర్దేశంలో డిఎంఎస్, డిడిఎంఎస్, ఎడిఎంఎస్ (ఓహెచ్) న్యాయ నిర్ణేతల పర్యవేక్షణలో ఫస్టయిడ్, స్టాట్యూటరీ, థియరీ పరీక్షలకు హాజరయ్యారు. సోమవారం జిడికె 7ఎల్ఈపి భూగర్భ గనిలోకి దిగి రెస్క్యూ అండ్ రికవరీ భాగంగా ఫ్రెష్ ఎయిర్ బేస్ (ఎఫ్ఎబి)లో పాల్గొన్నారు. ఈ పోటీలలో దేశ వ్యాప్తంగా 10 కోల్, 6 మెటల్ కంపెనీల నుంచి మొత్తం పాల్గొంటున్న 25 జట్లలో ఏకైక మహిళా జట్టుగా పాల్గొని పురుషులకు ఏమాత్రం తగ్గకుండా సమానంగా అన్ని పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నారు. హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా జట్టులో సాక్షి గుప్తా క్యాప్టెన్, ఫోర్‌మెన్, సంధ్యా రాసకొల్ల ఫోర్మెన్ వైస్ క్యాప్టెన్, మెంబర్లు కవిత ఖీచర్ సేఫ్టీ ఆఫీసర్, నిహాల్ సోరంకి ఫోర్మన్, యోగిత కట్టేకొల్ల ఫోర్మెన్, అల్కా మైన్ మెయింటెనెన్స్, సంధ్యా సింగ్ మైన్ ఫోర్మెన్ పాల్గొన్నారు. అలాగే పోటీలలో పాల్గొంటున్న జట్లు షెడ్యూల్ ప్రకారం డిఎంఎస్, డిడిఎంఎస్, ఎడిఎంఎస్ (ఓహెచ్) న్యాయ నిర్ణేతల ఆధ్వర్యంలో పోటీలలో పాల్గొంటున్నాయి.



## మంత్రి శ్రీధర్‌బాబును

# అభినందించిన ఎక్లాస్‌పూర్ సర్పంచ్



**మంథనిరూరల్ - ప్రభాతవార్త:** మంథని ఎమ్మెల్యేగా 5వ సారి ఘనవిజయం సాధించిన అనంతరం రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిశాఖలను చేపట్టిన సందర్భంగా మంగళవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబును కలుసుకుని అభినందించారు. హైదరాబాద్‌లోని సిఎల్‌పి కార్యాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు కలుసుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకు ఉన్నారు.

# ఈ నెల 14న దివ్యాంగులకు ఆటల పోటీల నిర్వహణ

**- జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 14న ఉదయం 8గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం గ్రౌండ్‌లో జిల్లాలోని దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 నుంచి 16 సంవత్సరాల లోపు వయస్సు, 17 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగులకు వేర్వేరుగా పోటీలు నిర్వహిసుత్నట్లు తెలిపారు. దివ్యాంగులు డిసెంబర్ 14న ఉదయం 8గంటలకు నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం గ్రౌండ్‌కు వచ్చి ఆటల పోటీలలో పాల్గొనాలని, ఆటల పోటీల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు, ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు పాల్గొంటారని, దివ్యాంగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో కోరారు.

# మంత్రిని కలిసిన బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్ సెక్రటరియేట్‌లో కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి తిరుపతి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.



# యాసంగి పంటలపై సమీక్ష

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండలంలోని చిన్నకల్వల రైతు వేదికలో పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి జిల్లాలోని వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులకు యాసంగి పంటల ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా డిఎఓ మాట్లాడుతూ రైతు బంధు, రైతు బీమా, పంట నమోదు, పిఎం కిసాన్, ఆయిల్ ఫామ్, పంట ధాన్యం కొనుగోలు తదితర అంశాలపైన అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ ప్రవీణ్, డిహెచ్ఎస్ఓ జగన్ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఎడిఎలు శ్రీనివాస్, మురళీ, కాంతారావు, మండల వ్యవసాయాధికారులు, ఏఈవోలు పాల్గొన్నారు.



# కాళికామాతను దర్శించుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అమావాస్య పర్వదినం సందర్భంగా కరీంనగర్‌లోని 24వ డివిజన్ కిసాన్ నగర్‌లోని కాళికామాత అమ్మవారిని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ నియోజకవర్గంలో నాలుగోసారి విజయం సాధించి మొదటిసారి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ని కార్పొరేటర్ కుర్ర తిరుపతి స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, భారాస నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, భోనాల శ్రీకాంత్, గంట కళ్యాణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# పారమిత విద్యా సంస్థలకు అరుదైన గౌరవం



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** పారమిత విద్యాసంస్థలకు అరుదైన గౌరవం దక్కిందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఈ.ప్రసాదరావు తెలిపారు. మంగళవారం కరీంనగర్ పట్టణంలోని పారమిత స్కూల్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఆస్ట్రేలియా దేశానికి చెందిన విక్టోరియా రాష్ట్ర విశ్వవిద్యాలయము దక్షిణ ఆసియా ఖండానికి చెందిన ప్రతిభావంతులైన 25 మంది విద్యా వేత్తలను ఆస్ట్రేలియాలోని పాఠశాలల, విశ్వవిద్యాలయాల విద్యావరమైన విధి విధానాలను పరిశీలించడానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. అందులో భారతదేశంలోని దక్షిణ ఆసియా నుండి ఎంచుకోబడిన 25 మందిలో తను ఒకరిగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ విశిష్ట గౌరవం పారమిత విద్యాసంస్థలకు ప్రత్యేకించి కరీంనగర్ జిల్లాకు తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమన్నారు. గత 28 సంవత్సరాలుగా విద్యార్థి కేంద్రీకృత విధానాలను పారమిత అనుసరిస్తూ, అత్యంత నాణ్యత గల విద్య నందిస్తూ అంతఃరాష్ట్రీయ, జాతీయ స్థాయిలో ఎన్నో అద్భుత విజయాలు సాధించిందన్నారు. ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన అరుదైన గౌరవం పారమిత కుటుంబానికి తెలంగాణ రాష్ట్రానికి దక్కిన ప్రతిష్టాత్మకమైన గుర్తింపుగా అభివర్ణించారు. భారతదేశము, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌కు సంబంధించిన విద్యావేత్తలు ఈ బృందంలో ఉన్నట్లు చెప్పారు. ఈ విద్యా సంబంధిత యాత్రలో భాగంగా బృందానికి ఆస్ట్రేలియా పాఠశాలల, విశ్వవిద్యాలయాల విద్యావ్యవస్థలను, విధివిధానాలను పరిచయం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రతినిధి బృందం పాఠ్య ప్రణాళికలను, పూర్వ విశ్వవిద్యాలయ విద్యా విధి విధానాలను, పరిశోధనా కార్యక్రమాలను, మౌళిక సదుపాయాలను, వివిధ దేశాల నుంచి వచ్చిన విద్యార్థుల సమ్మిళిత సంస్కృతులను అధ్యయనం చేశారన్నారు. భారతదేశంలో సహా వివిధ దేశాల నుండి వచ్చే ఎంతో మంది విద్యార్థులకు అక్కడ ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. అత్యంత నాణ్యమైన మౌళిక సదుపాయాలు ఇక్కడ ప్రత్యేకంగా ఈ విశ్వ విద్యాలయాల్లో విభిన్నమైన అంశాలపై పరిశోధనలు జరుగుతాయన్నారు. ఈ విద్యాసంస్థలలో అత్యంత మేధావంతులైన ఉపాధ్యాయ బృంద, వివిధ కార్యక్రమాలు చాలా ఉపయోగకరంగా అనిపించాయని తెలిపారు. ఆస్ట్రేలియా విశ్వ విద్యాలయాలు ప్రపంచంలోని అత్యున్నత విశ్వవిద్యాలయాలకి సరితూగే విధంగా ఉంటాయన్నారు. ఆక్స్ ఫర్డ్, కేంబ్రిడ్జ్, అమెరికా విశ్వ విద్యాలయాల తరువాత అంతర్జాతీయ విద్యార్థులు ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలను ఎన్నుకుంటారని చెప్పారు. ఈ చదువుకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యత గల ఉపకారవేతనాలు ఇవ్వబడతాయని చెప్పారు. భారత దేశ, ఆస్ట్రేలియా ల మధ్య విద్యా రంగంలో భాగస్వామ్యం పరిడవిల్లుతున్నదన్నారు. ఆస్ట్రేలియా విద్యావిధానం పూర్తిగా విభిన్నంగా ఉంటుందని, పాఠశాలల విధి విధానాలను యాజమాన్యానికి పూర్తిగా స్వేచ్ఛను ప్రభుత్వం, కౌన్సిల్ ఇస్తూ సహకరిస్తాయన్నారు. విద్యా విధానమంతా జీవన విధానం, సామాజిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపుదల, వ్యక్తిత్వ వికాసం, విమర్శనాత్మకమైన ఆలోచన ధోరణి, సరియైన నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం సృజానాత్మకతను పెంపొందించే విధానంపై కేంద్రీకృతమై ఉంటాయన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఒకరితో ఒకరు సంవత్సరమంతా సహకరించుకొంటూ ముందుకు సాగుతారని తెలిపారు. ఏ ఒక్కరూ కూడా ఉపాధ్యాయులుగా కాక ఎల్లప్పుడూ విద్యార్థులుగా జ్ఞాన సముపార్జన చేస్తారని తెలిపారు. విద్యా విధానమంతా విద్యార్థి యొక్క పరిపూర్ణ వికాసానికి దోహదపడే విధంగా ఉంటుందన్నారు. అక్కడి విద్యాసంస్థలు ఎక్కువగా సంభాషణా నైపుణ్యాలై, నిర్భయంగా మాట్లాడేతత్వాన్ని, స్వంతంత్ర్య అభ్యసనం, శోధించి నేర్చుకునే తత్వాన్ని పెంపొందించే విధంగా ఉంటుందన్నారు. ఆస్ట్రేలియా విద్యా విధానం భారత దేశం అనుసరిస్తున్న నేషనల్ ఎడ్యుకేషన్ పాలసి(ఎన్.ఈ.పీ)కి చాలా దగ్గరగా ఉండడం విశేషమన్నారు. మెల్ బోర్న్ వెళ్ళిన ప్రతినిధ బృందంలో పారమిత ఉండడం ఒక గర్వకారణమని పారమిత విద్యాసంస్థల అధినేత చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా ప్రతినిధి బృందం బ్లాక్ బర్న్ సెంకడరీ స్కూల్, బ్రెంట్ ఉడ్ కళాశాలలను సందర్శించడం జరిగిందన్నారు. పారమిత పాఠశాలల డైరెక్టర్ రశ్మిత ప్రసాద్, ఆస్ట్రేలియా వెళ్ళిన పారమిత బృందానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ మీట్‌లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వినోదరావు, రాకేష్, అనుకర్ రావు, వీ.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రిన్సిపాల్స్, సమన్వయ కర్తలు, తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ బృందం పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల హామీల అమలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**నిన్న మహిళలకు ఆర్టీసీలో బస్సు ప్రయాణ ఉచిత పథకం**

**నేడు గ్రామాల్లో బెల్ట్ షాపుల మూసివేతకు రంగం సిద్ధం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతుందని, ఇందులో భాగంగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా టికెట్ లేకుండా ప్రయాణం చేసేందుకు అనుమతులు వచ్చాయని, గ్రామాల్లో పుట్ట గొడుగుల్లా విస్తరించిన బెల్ట్ షాపుల మూసి వేతకు కూడా ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మంగళవారం రోజున విలేకరులతో తెలిపారు. వీరు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల్లో విచ్చల విడిగా వందలాది బెల్ట్ షాపులను నడుపుకోవటానికి ప్రోత్సహించిందని, స్వాతంత్ర్యం అప్పటి ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌కు మహిళా సంఘాలు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా కనికరించలేదని పైగా దూరంగా వెళ్ళి త్రాగి వచ్చేటప్పుడు రోడ్డు ప్రమాదాలు జరుకుండా ఉండేందుకే బెల్ట్ షాపులు గ్రామాల్లో అందుబాటులో ఉండేవని చమత్కరించిన వైనాన్ని తప్పు పడుతున్నామని తిరుపతిరెడ్డి అన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజల పక్షమే అని, ప్రజల బాగోగులు, అవసరాలకే ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఎన్నో సమూల మార్పులు, సామాన్యులకు సంక్షేమ ఫలాలు, అభివృద్ధి పనులు వేగంగా జరగబోతాయని, గ్రామాల్లో బెల్ట్ షాపుల మూసివేతతో మహిళలు ఎంతో సంతోషిస్తారని అన్నారు. మిగిలిన గ్యారంటీల అమలులో భాగంగా ప్రభుత్వం ఆలోచిస్తుందని త్వరలోనే సాధ్యం అయ్యే విధంగా కృషి చేస్తుందన్నారు. బెల్ట్ షాపుల మూసివేత అని చెప్పిన ప్రభుత్వ ప్రకటనపై మండలంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థిని జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** క్రీడా ప్రపంచంలో బాస్కెట్బాల్ చాలా విశిష్టమైనదని, నైపుణ్యాన్ని పెంపొందించే క్రీడా అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లిలో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థిని ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయన్నారు. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని చెప్పారు. విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయని, ప్రతి విద్యార్థి క్రీడా రంగాలలో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని ఉత్తమంగా ఉండాలని సూచించారు. క్రీడల ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటీలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. గత కొద్దిరోజుల క్రితం రంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహింపబడిన ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి టి.ముగ్దహాసిని 8వ తరగతి, అండర్ 14 బాలికల విభాగంలో విశేష ప్రతిభను కనబర్చడమే కాకుండా, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా గొప్ప విషయమని, స్ఫూర్తిదాయకమన్నారు. జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపికైన విద్యార్థినిని అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి జాతీయ స్థాయిలోను వ్యూహాత్మకంగా పై చేయి సాధించి సమాజానికి ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





**ఈనెల 24న 10వ తరగతి విద్యార్థులకు**

## శ్రీచైతన్య స్కాలర్ షిప్ పరీక్ష

**- ప్రతిభ ఆధారంగా ఫీజు రాయితీ, బహుమతులు**

**- శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ఎం.రమేష్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా వందశాతం వరకు ఫీజు రాయితీలో కూడిన విద్యని అందించడానికి శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల కోసం ఈనెల 24న స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ఎం.రమేష్ రెడ్డి తెలిపారు. నగరంలోని క్రిస్టియన్ కాలనీ నందు గల శ్రీచైతన్య ఐఐటీ-నీట్ అకాడమీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక స్తోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఇంటర్‌తో పాటు ఐఐటి-మెయిన్స్, నీట్ అండ్ ఎంసెట్ శిక్షణకు దూరమవుతున్నారని తెలిపారు. ఇటువంటి పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించాలనే మంచి ఉద్దేశ్యంతోనే తమ శ్రీ చైతన్య విద్యాసంస్థ ద్వారా స్కాలర్ షిప్ టెస్టును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము నిర్వహించే స్కాలర్ షిప్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ, మార్కుల ఆధారంగా 100 శాతం వరకు ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఫీజు రాయితీలో పాటు బహుమతులను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని కూడా సన్మానించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి విజేతకు లాప్‌టాప్, 2,3,4,5 బహుమతి విజేతలకు ట్యాబ్స్‌తో పాటు రివార్డులు అందజేస్తామన్నారు. ఈ సదవకాశాన్ని పదోవతరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9848587584, 9912849035, 9000993705, 8019624444 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ స్కాలర్షిప్ పరీక్ష సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్మోహన్ రెడ్డి అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## తిరుపతి వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ నియోజక వర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా తిరుపతి వెంకటేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. స్వామివారికి తలనీలాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత కుటుంబంతో శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేరుస్తామని తెలిపారు. రెండు రోజులు తిరుమల శ్రీవారి ఆలయంలో గడిపిన ఎమ్మెల్యే మొక్కులు అన్ని తీర్చుకొని వేములవాడ చేరుకున్నారు.



# ఈ కేవైసీ చేసుకున్న వారికి మాత్రమే రూ.500 గ్యాస్ సిలిండర్ అంటూ ప్రచారం..

## గ్యాస్ ఏజెన్సీలకు పోటేత్తిన జనం...

పెగడపల్లి - ప్రభాతవార్త :





ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రూ.500 కే గ్యాస్ సిలిండర్ హామీ ఈ కేవైసీ చేసుకున్న వారికి మాత్రమే అని తెలంగాణ వ్యాప్తంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. రూ.500 కే గ్యాస్ సిలిండర్ కావాలంటే వినియోగాదారులు కేవైసీ చేయించుకోవాలని, లేదంటే సబ్సిడీ మొత్తం కూడ చెల్లించాల్సి ఉంటుందని వదంతులతో సామాన్య ప్రజలు అందోళన చెందుతున్నారు. రూ.500 కే సిలిండర్ పథకానికి సంబందించి రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్న వదంతులు, వాస్తవానికి ఈ పథకానికి సంబంధించి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. ప్రభుత్వం ఈ పథకంపై ఇప్పటి వరకు సమీక్ష నిర్వహించలేదు. అయితేవదంతుల కారణంగా ప్రజలు అందోళన చెందుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తున్నారు. కేవైసీ చేయించు కోవాటానికి గ్యాస్ ఏజెన్సీల ముందు క్యూ కడు తున్నారు. పెగడ పల్లిలో భారత్ గ్యాస్ ఎజెన్సీ దగ్గర మంగళ వారం విని యోగా దారులు క్యూ కడుతు తొందరగా కేవైసీ చేసుకోవాలని ఆందోళన చెందుతున్నారు. అయితే ఇవ్వన్ని వదంతులేనని ప్రభుత్వం నుండి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని అధికారులు, గ్యాస్ ఎజెన్సీ నిర్వహకులు ఎంత చెప్పినా ప్రజలు మాత్రం వినిపించుకోవటం లేదు. ఎక్కడ ఆవకాశం పోతుందో అనే అందోళనతో గ్యాస్ ఎజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. రూ.500ల కే గ్యాస్ సిలిండర్ కావాలంటే ఖచ్చితంగా కేవైసీ చేయించుకోవాలని అది కూడ నెలాఖారు వరకే సమయం ఉందని సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా జరగుతుండటంతో ప్రజలు గ్యాస్ ఎజెన్సీల దగ్గరకు పరుగులు తీసున్నారు.

### మృతుల పేరిట పలువురి గ్యాస్ కలెక్షన్లు సవరించుటకే ఈ కేవైసీ

మృతుల పేరిట పలువురికి గ్యాస్ కలెక్షన్లు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించి వాటిని సవరించాలని ఉద్దేశంతో ఈ కేవైసీ భాగంగా ఆధార్ కార్డు అనుసంధానం చేయాలని జివో జారీ చేసింది. ఈ కేవైసీకి ఎలాంటి గడువును కేంద్ర ప్రభుత్వం ప్రకటించ లేదు, ప్రజలు అందోళన చెందవద్దని అధికారులు గ్యాస్ నిర్వహకులు తెలుపుతున్నారు.

పెగడపల్లి భారత్ గ్యాస్ నిర్వహకులను ప్రభాత వార్త వివరణ కోరగా అయితే ఇవ్వన్ని వదంతులేనని ప్రభుత్వం నుండి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని, ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని దినీకి ప్రభుత్వం గడువు విధించలేదని, వినియోగాదారులు అందోళన చెందవద్దని భారత్ గ్యాస్ ఎజెన్సీ నిర్వహకులు గొల్లపెల్లి శ్రీధర్ తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## ఎమ్మెల్యే కౌశిక్ ను సన్మానించిన వీణవంక గ్రామస్థులు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని తన సృగృహంలో అదే గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాలతో ఎస్సి కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పలు సమస్యల పై ఆయన వివరించారు. ఆగిపోయిన దళిత బంధు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

## ఎంపీటీసీ నర్సింగరావును పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గట్టుదుద్దనపల్లి గ్రామ ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు తండ్రి లక్ష్మరావు ఇటీవల మృతిచెందగా, మంగళవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎంపీటీసీ నర్సింగరావును, వారి కుటుంబ సభ్యలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపల్లి సంపత్‌గౌడ్, గసిగంటి సంపత్, మర్రి ఓదెలు, మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, కనకం కుమార్, పాంద్రాల కనకరాజేశం, నేరేటి మొగిలి, భాకార సమ్మయ్య, శ్రీనివాస్, వీర మల్లేశం, గొండ శ్రీనివాస్, కిన్నెర శ్రీనివాస్, కనకం సమ్మయ్య, కనకం ఎల్లయ్య, గరికంటి శ్రీనివాస్, గోరంకల శ్రీనివాస్, కండే లస్మయ్య, బాకారపు రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్, టీఎస్‌కేసీ సహకారంతో తలపెట్టిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కోరారు. మంగళవారం కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 21వ శాతాబ్ద నైపుణ్యాలు ఉద్యోగావకాశాలు మరియు కెరీర్ గైడెన్స్ అనే శిర్షిక కింద విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, ప్రొఫెషనల్ గ్రూమింగ్, ఎఫెక్టివ్ స్పీకింగ్, టీమ్‌వర్క్, గోల్ సెట్టింగ్, టైమ్ మేనేజ్‌మెంట్ వాటిపై అవగాహన కల్పిస్తారన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు సర్టిఫికెట్లు అందించనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తయిన అనంతరం ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ కో-ఆర్డీనేటర్ శ్రవణ్‌లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



## కొత్త పట్టాదారులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని 26 గ్రామాల పరిధీలోని రైతులు కొత్తగా తమ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకుని పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించామని మండల వ్యవసాయ విస్తరణా అధికారి మమత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టా పాస్ పుస్తకాలతో పాటు బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డులు జతచేసి సంబంధిత రైతు వేదికల్లో విస్తరణ అధికారులకు అందజేయాలని ఆమె సూచించారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని గచ్చిబౌలి ఆవరణలో అయ్యప ్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మండల కేంద్రంలో అయ్యప్ప పడి పూజను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గూడెం గుట్ట గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల చేతుల మీదుగా అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక మండల దీక్ష స్వాములు పడి పూజ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. దాదాపు 100కు పైగా అయ్యప్ప మాలధారణ స్వాములు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అయ్యప్ప స్వామి కీర్తనలు, భజనలు, స్వామియే శరణమయ్యప్ప అను శరుణ ఘోషతో చందుర్తి మార్మోగింది. ఈ పూజా కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు డిష్ రాజు, చెలకల తిరుపతి, రాజూరి విష్ణు, నాయకులు తిప్పని శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, కమలాకర్, సిరికొండ శ్రీనివాస్, చిర్రం తిరుపతి తదితరులున్నారు.



# సింగరేణి కార్మిక వర్గాన్ని ఓటు అడిగే హక్కు టిబిజికెఎస్‌కు మాత్రమే ఉంది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మిక వర్గాన్ని ఓటు అడిగే హక్కు టిబిజికెఎస్‌కు మాత్రమే ఉందని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం షావెల్, డ్రిల్ సెక్షన్‌లో ఫిట్ సెక్రటరీ అటుకుల రవీందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వ హించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టిబిజికెఎస్ సింగరేణి కార్మిక వర్గానికి ఎన్నో హక్కులను సాధిం చిందని, ఒక్క ఆందోళన కార్యక్రమం నిర్వహిం చకుండా 60కి పైగా హక్కులను తీసుకు వచ్చిన ఘనత టిబిజికె ఎస్‌కు మాత్రమే ఉందని అన్నారు. కారుణ్య నియామకాలు, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 19వేల పైచిలుకు ఉద్యోగాలు సింగరేణిలో ఇచ్చామని, 190 నిండిన బదిలీ వర్కర్లను సంవత్సరంలోపే పర్మినెంట్ చేయించిన చరిత్ర టిబిజికెఎస్‌దని అన్నారు. కార్మిక వర్గానికి ఎన్నో హక్కులను సాధించిన టిబిజికెఎస్‌ను కార్మికులు మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి,చ చంద్రమౌళి, దాసరి శ్రీనివాస్, రాజమౌళి, నర్సింహులు, కొప్పుల శ్రీనాథ్, ననువాల రాకేష్‌కుమార్, బొడ్డు రమేష్, ప్రవీణ్, ఉదయ్, కోట శ్రీనివాస్, మంత్రి రవీందర్, సదయ్య, ఆకుల కిషోర్, ఈర్ల రాజశేఖర్, కందుల కుమారస్వామి, లింగారెడ్డి, తోట కొమురయ్య, మల్లికార్జున్, రామ్‌కుమార్, రాజేశం, శ్రీనివాస్, గెల్లు సదయ్య, రాములు తదితరులున్నారు.

# ఎఐటియుసి న్యాయ పోరాటంతోనే సింగరేణిలో ఎన్నికలు

**- ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో ఎఐటియుసి న్యాయ పోరాటం వల్లనే ప్రభుత్వం, యాజమాన్యం ఎన్నికలు నిర్వహిస్తుందని, ఎన్నికలను వాయిదాలు వేయించిన సంఘాలు ఓట్లేలా అడుగుతారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ప్రశ్నించారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ ఇంక్లయిన్‌లో ఫ్రిషిఫ్ట్ మొదలు ఉదయం 9గంటల వరకు మూడు షిఫ్టులలో జరిగిన గేట్ మీటింగ్‌లలో వారు పాల్గొని మాట్లాడారు. 2017 అక్టోబర్ 5న ఆరవసారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు సంవత్సరాలు గడిచినా అటు ప్రభుత్వం, ఇటు యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వాయిదాల మీదా వాయిదాలు వేస్తే ఎఐటియుసి 2022లో హైకోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేసి విజయం సాధించడం వల్లనే నేడు ఏడవ సారి సింగరేణిలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఎల్లవేళలా కార్మికులకు అండదండగా ఉండే జెండా ఎఐటియుసి అని, ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని గెలిపించాలని ఆయన కార్మిక వర్గంను కోరారు. ఎఐటియుసి ఫిట్ కార్యదర్శి ఎం.సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు రంగు శ్రీనివాస్, గౌతం గోవర్ధన్, బోగ సతీష్‌బాబు, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, సిద్ధమల్ల రాజు, కన్నం లక్ష్మినారాయణ, చెప్యాల భాస్కర్, గొడిశెల నరేష్, ఆరెల్లి రాజేశ్వర్ రావు, ఎంఎ.గౌస్, శనిగల శ్రీనివాస్, కీర్తి కుమార్, శశాంక్, కిరణ్, ఎవిఎస్.ప్రకాష్, రంజిత్, శ్రీను, రమేష్, సూర్య, ఆర్.రాజేశ్వర రావు, బుర్ర భాస్కర్, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు. బూడిద మల్లేష్ తదితరులున్నారు. అనంతరం జిడికె 11వ ఇంక్లయిన్‌కు చెందిన మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్, బదిలీ వర్కర్లు,

## సింగరేణిలో ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**- ఐఎన్‌టియుసి నాయకులు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

7వ సారి సింగరేణిలో జరుగుతున్న గుర్తింపుఎన్నికల్లో ఐఎన్‌టియుసిని గెలిపిస్తే సింగరేణిలో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని యూనియన్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, వంగ లక్ష్మిపతి గౌడ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా యూనియన్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏరియా వర్క్‌షాప్‌లో మంగళవారం యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. ముందుగా టిబిజికెఎస్ నుంచి నుంచి ఐఎన్‌టియుసిలో చేరిన 80 మందికి వారు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి మనుగడ సాగించాలంటే ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో గడియారం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుర్తింపు సంఘంగా ఐఎన్‌టియుసి గెలిస్తే సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం, 20లక్షల వడ్డీ లేని రుణం ఇప్పిస్తామని, పెర్క్స్ మీద ఇన్‌కంట్యాక్స్ యాజమాన్యంచే కట్టిస్తామని, కారుణ్య నియామకాలు సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అక్రమ్, అక్బర్ అలీ, ఐ.సంపత్ రెడ్డి కృష్ణ, సైదులు, దశరథం గౌడ్, కృష్ణా రావు, ప్రవీణ్ కుమార్, శ్యాం, అనిల్, అలీ తదితరులున్నారు.



## ఎఐటియుసి గెలుపుతోనే సింగరేణికి భవిష్యత్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఎఐటియుసి గెలుపుతోనే సింగరేణికి భవిష్యత్ ఉంటుందని ఎఐటియుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ అన్నారు. సింగరేణి ఓసిపి 3 సిఅండ్‌డి సెక్షన్‌లో మంగళవారం యూనియన్ గేట్ మీటింగ్ ఎస్‌అండ్‌డి కార్యదర్శి రాజాసాగర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎఐటియుసి పోరాటాలకు ఆకర్షితులై 60మంది కార్మికులు యూనియన్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో సమర్ధవంతమైన నాయకత్వం కలిగిన ఎఐటియుసి ద్వారానే హక్కులు రక్షించబడుతాయని, సంస్థకు భవిష్యత్ ఉంటుందని, దీన్ని గుర్తించి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని భారీ మెజారిటీతో అన్ని ఏరియాల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులురాజారత్నం, జిగురు రవీందర్, అన్నా రావు, బుర్ర తిరుపతి, శ్యాంసన్, గంధం సాంబశివ రావు, మామిడి మహేందర్, రవికుమార్, వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఐఎన్‌టియుసిలో చేరిన టిబిజికెఎస్ సీనియర్ నేత బేబీ శ్రీను

గోదావరిఖని, ప్రభాతవార్త.



టిబిజికెఎస్ సీనియర్ నేత బేబీ శ్రీను ఐఎన్‌టియుసిలో చేరారు. గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సమక్షంలో ఆయన ఐఎన్‌టియుసిలో చేరారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ యూనియన్ కండువా కప్పి యూనియన్‌లోకి బేబి శ్రీనును ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంపై నమ్మకంతో తాను ఐఎన్‌టియుసిలో చేరినట్లు, గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలుపుకోసం కృషి చేస్తానని బేబి శ్రీను అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.నర్సింహ రెడ్డి, ధర్మపురి, కచ్చకాయల సదానందం, రాజేందర్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్నను కలిసిన చిన్ననాటి మిత్రుల కుటుంబ సభ్యులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును మంగళవారం ఉదయం తన నివాసంలో స్థానిక చిన్ననాటి మిత్రురాలైన గుండా లక్ష్మి (రమక్క) తన కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుండా లక్ష్మి మాట్లాడుతూ చిన్న నాటి మిత్రుడైన చింతకుంట విజయ రమణా రావు ఎమ్మెల్యేగా గెలుపొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని, నియోజక వర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని గుండా లక్ష్మి కోరారు. వీరితోపాటు గుండా అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణా రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన రెయిన్‌బో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచిన చింతకుంట విజయ రమణా రావును మంగళవారం పెద్దపల్లి విశ్రాంతి భవనంలో రెయిన్‌బో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నీలారపు రజిత కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ విజయ రమణా రావు అన్ని వర్గాలకు న్యాయం చేసే నాయకుడని, పెద్దపల్లి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని రజిత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వీరితోపాటు సీనియర్ అడ్వకేట్ ఉప్పు రాజు పాల్గొన్నారు.



# మహిళల సౌలభ్యం కోసమే మహాలక్ష్మి పథకం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

రామడుగు ప్రభాతవార్త:



మహిళల సౌలభ్యం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం మండలంలోని కొక్కెరకుంట రుద్రారం రంగసాయిపల్లి, దత్తోజిపేట, లక్ష్మీపూర్, గుండి గ్రామాల్లో ప్రజా ప్రతినిధులతో కలిసి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో సిఎం రేవంత్‌రెడ్డి దేశంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యేగా గెలిచిన వారం రోజుల్లోనే రామడుగు మండలం లోని ఆయా గ్రామాలకు ఆర్టీసి అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకుఇప్పటికే రెండు పథకాలు అమలు చేశామని మిగితా వాటికి సంబందించిన విధి విధానాలు రూపొందించి అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ కోల రమేష్, ఎంపిటిసి సభ్యుడు జవ్వాజి హరీష్, సర్పంచ్‌లు సాదు పద్మ, బండ అజయ్, శేఖర్, ప్రభాకర్, ఉప్పుల అంజన్ ప్రసాద్, కాడే శంకర్, సుధాకర్, కంకణాల శ్రీనివాస్, తడగొండ హన్మంతు, నర్సింగ్‌బాబు, యమకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

**- 24న శోభయాత్ర, 25న కళ్యాణ మహోత్సవం, 26న ప్రథమ వార్షికోత్సవం**

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలో వెలిసిన జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రథమ వార్షికోత్సవానికి ఆలయం ముస్తాబు అవుతుంది. జ్ఞాన సరస్వతి ఆలయాన్ని గత సంవత్సరం డిసెంబర్ 9న విగ్రహ ప్రతిష్ట చేయగా, ప్రథమ వార్షికోత్సవాన్ని ఈనెల 26న అశేష భక్తజనసంద్రంగా నిర్వహించేందుకు నిర్వహకులు సన్నద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో 24న ఉదయం 9 గంటలకు జ్ఞాన సరస్వతి సేవాదళ్, భక్తుల ఆధ్వర్యంలో పురవీధుల గుండా ఊరేగింపు ఉండగా, అనంతరం ఆలయంలో అన్నదానాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 25న సాయంత్రం 6.35 నిమిషాలకు శ్రీలక్ష్మినారాయణ, వాణిహీ రన్య గర్భ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిం చేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. 26న ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లను ఆలయ కమిటి ఆధ్వ ర్యంలో సన్నద్ధం చేస్తున్నారు. చొప్పదండి పట్ట ణంలో వెలిసిన జ్ఞాన సరస్వతి మాత కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా భక్తులపాలిట కల్పతరువుగా వీరజిల్లు తుంది. చొప్పదండిలో వెలిసిన జ్ఞాన సరస్వతి ఆలయం రాష్ట్ర చరిత్రలో 4వ ఆలయంగా ప్రసిద్దికి ఎక్కనుంది. మన రాష్ట్రంలో బాసరా, అనంత్‌సాగర్, వర్గల్, ప్రాంతాలలో సరస్వతి ఆలయాలు ఉండగా చొప్పదండి ఆలయం 4వదిగా వెలుస్తుంది. ఈ మూడు రోజులు వచ్చిన భక్తులకు సేవలను అందించేందుకు జ్ఞానసరస్వతి సేవాదళ్ సభ్యులు సిద్దంగా ఉన్నారు. ఇక్కడ వెలిసిన అమ్మవారు చాలామంది భక్తులు కోరుకున్న కోరికలను తీర్చిన ఆనావాళ్లు చాలా ఉన్నాయి. జ్ఞాన సరస్వతి ఆలయంప్రధాన ఆలయంగా ఉప ఆలయాలుగా లక్ష్మి ఆలయం, లలితదేవి ఆలయం ఉండగా ఆలయ ప్రాంగాణంలో విఘ్నేశ్వర మండపం, పంచముఖ ఆంజనేయస్వామి మండపాలను నిర్మించారు. ఇదే అవరణలో నవగ్రహ మండపాన్ని నిర్మించారు. ప్రాంగాణం బయట చొప్పదండికి సర్పదండి అనే పేరు గతములో ఉండడంతో సర్పంపై మానసదేవి అసిన్నులై ఉన్న మండపాన్ని నిర్మించారు. ఈనెల 24 నుండి 26 వరకు నిర్వహించే పూజ కార్యక్రమాలలో రాష్ట్రంలోని భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని భక్తులందరిని ఆహ్వానిస్తున్నారు. వచ్చిన భక్తులకుఅన్నిరకాల సదుపాయాలను కల్పిస్తున్నా మని ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు తెలిపారు.




## జాతీయ స్థాయి జోడో పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

రామడుగు ప్రభాతవార్త:

ఈనెల 15 నుండి 18 వరకు కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో జరిగే జాతీయ స్థాయి జోడో పోటీలకు దేశరాజుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని మేకల అర్పిత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ పిఆటి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5,6 వ తేదీలలో సుల్తానాబాద్‌లో జరిగిన సబ్ జూనియర్ జోడో పోటీలలో అండర్ 32 కేజి విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అర్పితను పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ కోల రమేష్, ఎంపిటిసి వంచ మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రత్నాకర్ రెడ్డి, విద్యాకమిటి చైర్మెన్‌కుమార్ జోడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు అభినందించారు.



## మృతుని కుటుంబానికి ఆకుల సురేష్ ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ఆకుల సురేష్ మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈమేరకు గ్రామానికి చెందిన నెల్లి రవి అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయల ఆ ర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆకుల సురేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# చొప్పదండి వార్త

## జ్ఞాన సరస్వతి ఆలయంలో హనుమాన్ చాలిసా

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో హనుమాన్ చాలిసాను జ్ఞాన సరస్వతి సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగాణంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం ముందు పలువురు భక్తులు హనుమాన్ చాలిసాను అత్యంత భక్తి శ్రద్దల మధ్య పటించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్ వేదమంత్రోచ్ఛరణ మధ్య పూజ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాన్ని అందజేశారు.

## వైన్స్‌షాపును మరోచోటుకి మార్చాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయ వీదికి ఎదురుగా ఉన్న వైన్స్ షాపును మరోచోటుకి మార్చాలని ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేశారు. వైన్స్ సమీపంలో ప్రైవేటు పాఠశాల ఒక జూనియర్ కళాశాల, సాయిబాబా ఆలయం ఉండడంతో మందుబాబులతో చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. మందుబాబులు తాగిన మత్తులో రహదారిపై డిస్పోజల్ గ్లాసులు బాటిల్లు వేస్తు, టాయిలెట్ పోస్తూ ఇబ్బందులను కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే దానిని వేరేచోటుకి మార్చాలని లేకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడూరి శివకృష్ణ, తోర్తి శ్రీనివాస్, జాగిరి సాయి, గణేష్, హన్మండ్ల కోటేష్, గంగు సంపత్, బొడిగే శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ యువజన అధ్యక్షునిగా కాటం శంకర్ ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ ఆదర్శ యువజన (మాల) సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కాటం శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా తమ్మడి లక్ష్మణ్, తమ్మడి శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా దామోదర్ విద్యాసాగర్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా గొల్ల గట్టయ్య, తమ్మడి రాజేశం, ప్రధాన కార్యదర్శిగా తమ్మడి మహేష్, కార్యదర్శిగా అనుమండ్ల లక్ష్మీకాంత్, కోశాధికారిగా నాయిని కాంతయ్య, ఆర్గనైజర్‌గా కుక్కల రమేష్, ప్రచార కార్యదర్శిగా తమ్మడి మొండయ్య, సలహాదారుడుగా తమ్మడి రాయనర్సయ్య, తమ్మడి బక్కయ్య, పిట్ల పోచయ్య, కాటం మొండయ్య, కాటం రాములు, తమ్మడి కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా ఆశోద నర్సయ్య, గడ్డమీది శ్రీనివాస్, బొల్లం సంపత్, కుక్కల శంకరయ్య, జవ్వాజి మనోహర్, పిట్ల భూమయ్య, గొల్ల వెంకటనర్సు, కుక్కల చంద్రయ్య, దొంత శ్రీదర్, మాసం మురళి, తదితరులు ఎన్నికయ్యారు.



# విద్యార్థుల్లో భాషా ప్రమాణాలు పెంపొందించాలి

## జిల్లా విద్యాశాఖాధికారి భి.భిక్షపతి

*గుర్రంపోడ్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించాలని దీని వల్ల వారు అన్ని సబ్జెక్టుల్లో విద్యా ప్రమాణాలను సులభంగా సాధిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి బి.భిక్షపతి అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణా సమావేశంలో మాట్లాడారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదవడం, వ్రాయడం చతుర్విద ప్రక్రియలు చేయించడంలో ఉపాధ్యాయులు పిల్లలకు అర్థమయ్యేలా బోధనలో మెళకవులు పాటించాలని అన్నారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న అకాడమిక్ బబుల్‌లో నెలరోజుల పాటు ఆరు అంశాలను అమలు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. టీచర్ సపోర్టింగ్ గ్రూప్‌లో విద్యార్థుల్లో సామర్థ్యాల సాధనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. లైబ్రరీ కార్నర్‌లను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చదవడం అనే సామర్థ్యాన్ని పెంపొందించాలని అన్నారు. ఉపాధ్యా యులు తప్పనిసరిగా టిఎల్ఎంను ఉపయోగించి బోధన చేయాలని



అన్నారు. పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్, పీరియడ్ ప్లాన్‌ల అనుసంధానంతో బోధన జరపాలని అన్నారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు, తల్లిదండ్రులతో మంచి సంబందాలు కల్గి ఉండాలని, విద్యార్థుల మనోభావాలను దెబ్బతినేలా మాట్లాడ కుండా సున్నితంగా వారిని చదువువైపు ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశం లో మండల విద్యాధికారి తరి రాము, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎ. యాదగిరి, రిపోర్ట్ పర్సన్ పి. యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ మృతికి ఎమ్మెల్యే వేముల ఘన నివాళి

*చిట్యాలరూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటి డైరక్టర్ కొండే శ్రీశైలం, కొండే వెంకటేష్ మాతృమూర్తి కొండే లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆ గ్రామంలోని లక్ష్మమ్మ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.

### వెంకటేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన పాలెం వెంకటేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.మంగళవారం ఆ గ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బాధితుడు వెంకటేశ్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని సూచించారు. అనంతరం వైద్య



ఖర్చుల నిమిత్తం నగదును ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాలెం కృష్ణ, ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామి, సీనియర్ నాయకులు తాటి రవీందర్, మాజీ సర్పంచ్ గడకారి సైదులు, కోశాధికారి బండ శేఖర్ , నాయకులు గోపగోని సత్తయ్య, పాలెం అంజయ్య, పాలెం వెంకటేశ్, బండ రమేష్, బండ మహేష్, బాతరాజు శ్రీను, మందుల కిష్టయ్య, ఎరసాని సైదులు, మందుల సత్తయ్య, మందుల జంగయ్య, గోపగోని మల్లయ్య, కూరాకుల యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే జైవీర్‌కు శుభాకాంక్షల వెల్లువ

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:*



నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కుందూరు జైవీర్‌రెడ్డి ఎన్నికై మొదటి సారి నియోజకవర్గానికి రావడంతో పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో పుష్పగుచ్చం అందజేసి శాలువాలు కప్పి సన్మానించారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అధ్వర్యంలో 6వ వార్డుకు చెందిన మహిళలు జైవీర్‌ను కలిసి శుభాకాంక్ష తెలిపారు. శుభాకాంక్షలు తెలిపసిన వారిలో జిల్లా మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, అర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరమళ్ల కృష్ణయ్య, తేలపోలు శేఖర్, కరుణాసాగర్, దామోదర్, మంచుకొండ శ్రీనివాస్, చిట్టిపోలు యశ్వంత్, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, కొత్తమాసు శ్రీనివాస్, గణేస్, బచ్చు వెంకన్న, సతీష్, అరవింద్, రాంబాబు, లింగయ్య, మహేష్, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం ప్రభుత్వ పాఠశాలలో దివీస్ స్కూల్ బ్యాగుల పంపిణీ

*చౌటుప్పల్, డిసెంబర్, 12 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సమకూర్చిన స్కూల్ బ్యాగులు, షూజ్‌లను ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ కె.అశోక్, వి.రఘురామ్, మాజీ సర్పంచు మాచర్ల కృష్ణ, ప్రధానోపాధ్యాయులు దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# ఐఎన్‌టీయుసీ నియోజకవర్గ అధ్యక్షునిగా అన్వరుద్దీన్ నియామకం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:*



ఐఎన్‌టీయుసీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా హాలియా మున్సిపాలిటీకి చెందిన షేక్ అన్వరుద్దీన్ నియామకమయ్యారు. ఈసందర్భంగా మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్నలు అన్వరుద్దీన్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా అన్వరుద్దీన్ మాటాడుతూ ఐఎన్‌టీయుసీ, కాంగ్రెస్ ఖపర్టీ బలోపేతానికి కృషి చేస్తానని, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియమాకానికి సహాకారించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఐఎన్‌టీయుసీ, జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి, కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

## బునాదిగాని కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే

*బీబీనగర్, డిసెంబర్, 12 (ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామంలోని బునాగాది గాని కాలువను మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్క ఆకులను సత్వరమే తొలగించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బునాదిగాని కాలువ బొల్లెపల్లి కాలువల్లో పేరుకున్న గుర్రపు డెక్క ఆకులను సొంత నిధులతో తొలగించి రైతులకు నీరు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని, ఇందుకు స్థానిక నాయకులు పనిచేయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, గడ్డం బాలక్రిష్ణ, టంటం లక్ష్మయ్య, సందిగారి బస్వయ్య, పంజాల పెంటయ్య, పంజాల వెంకటేశం, జిట్టా అమరేందర్‌రెడ్డి, గండు బస్వయ్య, రక్తని కృష్ణ, బద్దం వాసుదేవరెడ్డి, ఆలేటి రాము, కొండల్, కాసుల మహేష్, రాజేందర్ నాయక్, పల్లా భాస్కర్‌రెడ్డి, జంగయ్య, ఐలయ్య, బాలనర్సింహా, కొండల్‌రెడ్డి తదితరులున్నారు.

# మున్సిపల్ ఛైర్మన్ పరామర్శ

**చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన వెలిమినేటి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ కోమటరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కుక్కల మోహన్, తాడూరి చంద్రం, గంటా శ్రీనివాస్‌రెడ్డి, వరకంతం నర్సిరెడ్డి తదితరులున్నారు.



## వెంకటేశ్వర ఆలయంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం బహుళ పక్షం మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ క్షేత్రపాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామివారికి విశేషమైన రోజు సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు ఉదయం శ్రీ అభయాంజనేయ స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, వేదమంత్రోచనాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని నూతన వస్త్రాలతో, పూలమాలలతో శోభాయమానంగా అలంకరించి సింధూర లేపనం నిర్వహించి తమలపాకులతో నాగవల్లి దళార్చన, హనుమాన్ చాలీసా పారాయణం, అష్టోత్తర శతనామార్చనలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, బూరెల స్వామి, చెన్న నర్సింగరావు, రాచకొండ వెంకటేశం, కటకం సంతోష్, చిప్ప సుధ్శన్, చెన్న బాల సిద్ధులు, భోగ పాండురంగం, కటకం శ్రీను, లోక వినయ్, భక్తులు, మహిళలు అధిక



సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టీఎన్జీవోలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల శాసనసభ్యులుగా ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను జగిత్యాల జిల్లా టీఎన్జీవో ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జగిత్యాల టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో ఉద్యోగులు రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనందున డా. సంజయ్‌కుమార్‌ను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు షాహిద్ బాబా, రవీందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే స్కాంలు, దోపిడీలు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు టీవీ శ్యాంసుందర్‌రావు

భువనగిరి ప్రభాతవార్త:
స్థానిక వినాయక చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సన్నిహితుడు, రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పి.వి.శ్యామ్ సుందర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు అక్రమంగా ఆదాయ పన్ను శాఖకు చెల్లించాల్సిన పన్నులు ఎగకొట్టి కూడబెట్టిన డబ్బును వెలికితీసిన కొద్ది గుట్టలు గుట్టలుగా బయటపడ్డ ఎలాంటి చెలనం లేని కాంగ్రెస్ ప్రజలను ఉచితలా పేరిట మభ్యపెట్టి అక్రమంగా ఆస్తులు సంపాదించుకుంటు దేశ సంపదను దోచుకుంటున్నారని అన్నారు. భారత జోడో తరువాత దేశ సంపదను కాపాడాలని, వెంటనే ధీరజ్ సాహు రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, వేముల అశోక్, విజయ్ భాస్కర్ రెడ్డి, చందా మహేందర్ గుప్త, పిట్టల అశోక్, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రత్నపురం బలరామ్, కౌన్సిలర్స్ విజయ్ కుమార్, నర్సింహ చారి, సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, పంచెద్దుల బలరామ్, సుర్వి శ్రీనివాస్, సుధాకర్, నగేష్, రమేష్, లక్ష్మణ, వెంకటేష్, సాయి చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఇంజ మహేష్



రాజాపేట ప్రభాతవార్త:
ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఎన్టియుసి 327 భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్ మంగళవారం మర్యాదపర్వకంగా కలిసి శాలువాతో పుష్పగుచ్ఛంతో, ఫోటో బహుకరణ ఇచ్చి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోత్కూరి ఐలయ్య, డివిజన్ సెక్రెటరీ గ్యార నర్సింగరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను పరామర్శించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త
ఇటీవలి ప్రమాదవశాత్తు క్రింద పడినందుకు విరిగిన ఎముకకు శస్త్ర చికిత్స చేయించుకుని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్‌ను నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించి ఆయన ఆశీస్సులు కేసీఆర్‌పై ఉంటాయని ఆయన కాంక్షించారు.



## భక్తుల ఆకలిని తీరుస్తున్న అన్నదాన కార్యక్రమం



నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త
తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రతి నెల అమావాస్య రోజున క్షేత్రానికి పోటెత్తే భక్తుల కొరకు యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద ఉన్న శ్రీ వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా ఆలయానికి వచ్చే అందరు భక్తుల అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ ఆకలిని తీర్చుతున్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం సత్రం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని సత్రం అధ్యక్షులు రంగా శేఖర్ మరియు గౌరవ అధ్యక్షులు మీల సోమయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఈ విధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎంతో దూరం నుండి ప్రయాణం చేసి వచ్చిన తమకు ఈ విధంగా ఆకలిని తీరుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సత్రం నిర్వాహకులు, సిబ్బంది, పట్టణ ఆర్యవైశ్యులు నల్లగొండ శ్రీనివాస్ గీత తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో కార్తీక వనభోజనాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం వారు ప్రతి సంవత్సరం కార్తీక మాసం చివరి వారంలో ఒకరోజు కార్తీక వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు యాదాద్రి దేవస్థానం వారు మల్లాపురంలో గల దేవస్థానం తోటలో ముందుగా శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతం నిర్వహించి, అనంతరం ఆలయ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లతో వనభోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినందున జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు

### తెలిపిన జగిత్యాల టిఎన్జీవోలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలు ప్రశాంతగా ముగిసిన సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి లెక్కింపు పూర్తయ్యేంత వరకు అన్ని స్థాయిల ఉద్యోగులు సమన్వయంతో కష్టపడి పనిచేసినందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు షాహిద్‌బాబా, రవీందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోతంశెట్టి చక్రపాణికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

భువనగిరి ప్రభాతవార్త:
స్థానిక ఎమ్మెన్నార్ గార్డెన్‌లో దివంగత కాంగ్రెస్ నాయకులు పోతంశెట్టి చక్రపాణి ప్రథమ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోతంశెట్టి చక్రపాణి నీతికి నిజాయితీకి నిలువుద్దమని, కల్మషం లేని ప్రజా నాయకుడని, నిరాడంబర జీవితాన్ని గొప్ప ప్రజా సేవకుడు అని నివాళులర్పించారు. వారి రాజకీయ జీవిత ఆదర్శాలను యువత ఆదర్శంగా తసుకొని అలాంటి నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు అంకితం అవ్వాలని కోరుకుంటూ వారి సేవలను కొనియాడారు.

# కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

## మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథని-ప్రభాతవార్త

హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో మాజీ సీఎం కేసీఆర్ ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ. ఈ సందర్భంగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితులను యశోద ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## శ్రీధర్‌బాబు విజయంతో మైదుపల్లి నుండి కన్నాల వెంకన్న గుడికి పాదయాత్ర



మంథని రూరల్ - ప్రబాతవార్త

మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 5వ సారి విజయం సాధించటం పట్ల మండలంలోని మైదుపల్లి గ్రామం నుండి గ్రామ సర్పంచ్ తమ్మిశెట్టి కవిత రమేష్ మంగళవారం కన్నాల గ్రామంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయానికి పాదయాత్రగా వెళ్లి మొక్కులు చెల్లించు కున్నారు. ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు నామినేషన్ వేసే ముందు కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి పూజలుచేసిన సంగతి తెలిసిందే. తమ నాయకుడు శ్రీధర్‌బాబు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే కాలినడకన గ్రామంలో ని రామాలయం నుండి కన్నాల దేవాలయానికి వస్తానని మొక్కుకున్న సర్పంచ్ కవిత రమేష్ నేడు మొక్కును చెల్లించుకున్నారు. పాదయాత్రకు వెళ్లే ముందు గ్రామంలోని రామాలయంలో పూజలు చేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రను మంథని ఎంపిపి కొండ శంకర్, మండలపార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ పూలమాల వేసి ప్రారంభించారు . అనంతరం వారికి కన్నాల గ్రామంలో గ్రామ సర్పంచ్ చిదురాల మంగ దామోదర్‌రెడ్డి స్వాగతం పలికారు. అ అనంతరం కన్నాల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. మంథని కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులకు దేవాలయం ఆవరణలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, లైశెట్టి రజిత రాజు, ఐఎన్‌టియు నాయకుడు పేరవేన లింగయ్యయాదవ్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, తోకల మల్లేష్, కావటి భూమయ్య, మైదుపల్లి గ్రామం నుండి పాదయా త్రలో పాల్గొన్న వారిలో కేతం రమేష్, పెటెం రాజేష్, వేల్పుల చెన్నయ్య, డి. రమణ, లైశెట్టి శ్రీధర్, ఈసంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యాలకు అతీతమే అయ్యప్ప దీక్ష

రామగిరి-ప్రభాతవార్త

మతసామరస్యాలకు అతీతంగా అయ్యప్ప దీక్షను సారాంశంగా తీసుకోవాలని రామగిరి అయ్యప్ప స్వాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం ఆవరణలో సెంటినరి కాలనికి చెందిన ముస్లిం ఎండి. ముజీబ్ అయ్యప్ప స్వాముల దీక్ష తీసుకున్న వారికి భీక్ష ఏర్పాటు చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతాలు, కులాలు కేవలం మనుషులు కల్పించుకున్న ఆచారాలని దైవం ముందు అందరూ సమానులే అని అయ్యప్ప స్వామి దీక్షపరులకు తాము భోజనం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వేగోలపు మల్లా గౌడ్, ధర్ముల రాజ సంపత్, శంకేశి రవీందర్, వేగోళపు కృష్ణస్వామి, గిరవేన రాకేష్, జవహర్, వేణుగోపాల్,



సదానందం, మోహన్, బాలకృష్ణ, నరేష్, రమేష్, సాయి చరణ్, సతీష్ అయ్యప్ప దీక్షపరులు పాల్గొన్నారు.

# సమ్మెబాట పట్టిన గ్రామీణ తపాల ఉద్యోగులు

## జిల్లా వ్యాప్తంగా తపాల కార్యాలయాల మూసివేత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

గ్రామీణ తపాల ఉద్యోగులు సమ్మెబాట పట్టారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాతీయ తపాల ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లావ్యాప్తంగా తపాల ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో తపాల పేరిట నిలిచిపోయాయి. మంగళవారం తపాల ఉద్యోగులు ఆయా జిల్లాలోని సబ్‌పోస్ట్ ఆఫీస్‌లతో పాటు హెడ్ పోస్ట్ ఆఫీస్‌ల ముందు నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తపాల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జిడిఎస్ ఉద్యోగులకు ఎనిమిది గంటల పని భారాన్ని పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సీనియర్ ఉద్యోగులకు 12,24,36 సీనియర్ ఇంక్రిమెంట్ వర్తింపజేయాలని, 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ తపాల ఉద్యోగులపై ఆ శాఖ అధికారులు పనిభారాన్ని, ఒత్తిడిని పెంచుతూ మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని తపాల ఉద్యోగులు దుయ్యబట్టారు. మూడు, నాలుగు గంటల పని పేరుతో రోజుకు గ్రామీణ తపాల ఉద్యోగులతో 14 గంటలు పనిచేయిస్తున్నారని వారు ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర నాయకులు పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు గ్రామీణ తపాల ఉద్యోగులు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె పోరాటం ఆగదని అన్నారు. జిల్లాలోని మెట్‌పల్లి, కోరుట్ల, ఇబ్రహీంపట్నం, మల్యాల, గొల్లపల్లి తదితర



తపాల ఉప కార్యాలయాల ముందు ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిడిఎస్ ఉద్యోగులు సంఘం కరీంనగర్ డివిజన్ సెక్రెటరీ కె. శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షులు ఎస్ రమాపతిరావు, జహురుద్దీన్, ఆనందరావు, ప్రమోద్, మాణిక్యం, ఇంతియాజ్, రామకృష్ణ, ఆర్. నర్సయ్య, గంగరాజం, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం కోటి 99లక్షల 38వేలు రూపాయలు

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 20 రోజుల హుండీలను మంగళవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌పై లెక్కించారు. కోటి 99లక్షల 38వేల 997 రూపాయల నగదు రాగా, 203.5 గ్రాముల బంగారం, 10 కిలోల 100 గ్రాముల వెండి సమకూరిందని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ పర్యవేక్షకులు, కరీంనగర్ ఎసి చంద్రశేఖర్, ఆలయ ఉద్యోగులు శివ రామకృష్ణ, భజన



మండలి సభ్యులు పాల్గొన్నారు.




## గ్రామాల్లో ఉపాదిహామి కూలీల సంఖ్యను పెంచాలి

ఎంపిడివో విజయకుమార్



కమాన్‌పూర్ - ప్రబాతవార్త

కమాన్‌పూర్ మండలంలో ఉపాధిహామి కూలీల సంఖ్యను పెంచే విధంగా పంచాయితీ కార్యదర్శులు కృషిచేయాలని ఎంపిడివో విజయకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డు అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధిహామి కూలీల సంఖ్యను పెంచేవిధంగా కృషిచేయాలని అదేవిధంగా గ్రామాల్లో ఇంటిపన్నులను వందశాతం వసూలు చేసేవిధంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలోఎంపివో శేషయ్యసూరి, ఏపివో లావణ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో భక్తుల పడిపూజ



మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అయ్యప్ప భక్తులతో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో భజనలు పూజలు నిర్వహించారు. సంతోష్ శివాణి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో భాగంగా స్వామివారిని అత్యంత భక్తిశ్రద్ధలతో వివిధ రకాల, పూలు పండ్లతో పూజించారు. దాదాపు 3గంటల పాటు సాగిన ఈ పడిపూజ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణంలోని అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుని మృతి

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండల పరిధిలో గల నూకపల్లి వీఆర్కే ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మాయ్యపల్లి గ్రామానికి చెందిన భూమా చారి (25) యువకుడు మోటార్ బైక్ పై జగిత్యాల నుండి వస్తుండగా వీఆర్కే కాలేజీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి మల్యాల ఎస్ఐ అశోక్, కుమారస్వామి లు హుటాహుటిన వెళ్ళి మృతదేహాన్ని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి కారణమైన వాహనంపై ఆరా తీస్తున్నారు.



# ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సౌకర్యాలను తనిఖీ చేసిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మంథని మండల కేంద్రంలో పర్యటన అనంతరం మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి తిరుగు ప్రయాణంలో కమాన్‌పూర్ బస్ సెంటర్‌లో ఆగి ఆర్టీసీ బస్సులో ఎక్కి కమాన్‌పూర్ నుంచి పెద్దపల్లి వరకు ప్రయాణించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి మహాలక్ష్మి పథకంపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలను, బస్సులు సమయంలోనే వస్తున్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, టికెట్ లేకుండా ప్రయాణం ఎలా ఉన్నదని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలతోపాటు అందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం కొనసాగించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కండక్టర్‌తో మాట్లాడుతూ, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా సహకరించాలని తెలిపారు.

# సీనియర్ సిటిజెన్లకు అభినందనలు

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో 80 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజెన్లకు ఇంటినుంచే ఓటేసేందుకు ఏర్పాట్లు చేయగా ధరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని అభినందిస్తున్నామని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి సీనియర్ సిటిజెన్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సీనియర్ సిటిజెన్స్ ఓటర్లకు అవగాహన కల్పించిన అసోసియేషన్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ నడవలేని, అనారోగ్యంతో బాధపడుతున్న 80 ఏళ్ల వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటు హక్కు 100 శాతం కల్పించిన, పోలింగ్ రోజు వృద్ధులకు వీల్‌చైర్‌తో పాటు ప్రత్యేక క్యా సౌకర్యం కల్పించడం పట్ల తమ అసోసియేషన్ తరపున కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు, ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్, జగిత్యాల పట్టణ ప్రతినిదులు, ఎండి ఎక్బాల్, యాకూబ్ హుస్సేన్, సతీష్, రాజు, మానాల కిషన్, జిల్లా , డివిజన్, పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలచే బిక్షాటన చేయిస్తే కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పిల్లలను అపహరించి, వ్యభిచారంలోకి దింపడం, అమ్మడం, బలవంతపు వెట్టి చాకిరి, బలవంతపు బిక్షాటన, పిల్లలను బంధించి పని చేయించడం, పిల్లల అవయవాలను అమ్ముకోవడం, అక్రమంగా దత్తత తీసుకోవడం వంటి కార్యకలాపాలు మానవ అక్రమ రవాణా కింద వస్తాయి. పై కార్యకలాపాలు చేసే వారికి చట్టప్రకారం చర్యలు తీసుకొని త్వరితగతిన శిక్షలు పడే విధంగా చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే 8712656810 నెంబర్ ఫోన్ చేసి సమాచారం అందించగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తప్పిపోయిన, వదిలివేయబడిన కార్మికులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి, రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించి, బలవంతంగా బిక్షాటన చేయించిన వారిపై వెట్టి చాకిరి చేయించిన వారిపై తగిన క్రిమినల్ కేసులునమోదు చేసి తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేకంగా సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు.



## మాజీ సిఎం కేసిఆర్‌ను పరామర్శించిన
# రామగుండం మాజీ ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మాజీ సిఎం కెసిఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# డ్రిల్లింగ్, బ్లాస్టింగ్‌పై అవగాహన సమీక్ష సమావేశం




**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలోని బంగ్లాస్ ఏరియాలో గల ఇల్లందు క్లబ్‌లో డ్రిల్లింగ్, బ్లాస్టింగ్‌పై అవగాహన సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. జిఎం ఆర్అండ్‌డి సుభానీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పిఅండ్‌పి జి.వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్టు గనుల్లో నిర్వహిస్తున్న డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పనులకు ఎక్స్ ప్లోజివ్‌సంస్థ అధికారులకు, ఓబి రిమూవింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఉపరి తల గనులలో బ్లాస్టింగ్ హోల్స్ ఏ విధంగా వేయాలో, డ్రిల్లింగ్ ఏ విధంగా చేయాలో వివరించారు. రక్షణతో కూడిన ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణపై అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ జిఎంలు చింతల శ్రీనివాస్, ఎల్‌వి.సూర్యనారాయణ, సుధాకర్ రావు, భూపాలపల్లి జిఎం బల్లారి శ్రీనివాస రావు, బెల్లంపల్లి రీజియన్ జిఎంలు రవి ప్రసాద్, మనోహర్, ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్స్, మెనేజర్స్ ఎక్స్ ప్లోజివ్ సప్లై ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**కమలాపూర్, ప్రభాత వార్త:** సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా కమలాపూర్ మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి కమలాపూర్ మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. కమలాపూర్ మండలంలోని కమ్యూనిటి హాల్ నందు కౌశిక్ రెడ్డిని మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేసిన నన్ను అధిక మెజార్టీతో గెలిపించిన కమలాపూర్ ప్రజలతో పాటు బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటి చేసి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీలోకి చేరుతానని తప్పుడు ప్రచారాలు వస్తున్నాయని, యావత్ తెలంగాణ ప్రజలకి, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకి, తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్, కేసీఆర్ కుటుంబ సభ్యులతో మాత్రమే ఉంటానని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను నెరవేరుస్తానని చెప్పి డిసెంబర్ 9న సంతకం పెట్టారని, ఆరు గ్యారంటీల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేయాలని, రైతు బంధు 10వేలు కాకుండా 15వేలు ఇస్తానని, ఏ విధంగనైతే హామీ ఇచ్చారో రైతులందరూ ఎదురుచూస్తున్నారని, రైతుబంధు 15000ఇవ్వాలని, ఎటువంటి షరతులు పెట్టకుండా మాజీ సిఎం కేసీఆర్ ఏ విధంగా అయితే అందరికి ఇచ్చారో తప్పకుండా అమలు చేయాలని కోరారు. ఎంపిపి తడకరాణి శ్రీకాంత్, జడ్‌పిటిసి కళ్యాణి లక్ష్మణ్ రావు, సింగిల్‌విండో చైర్మన్ సంపత్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సర్పంచ్ విజయ తిరుపతి రెడ్డి, గూడూరు గ్రామ సర్పంచ్ సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మి రవీందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, తిరుపతి రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పాలకవర్గం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

